

7

## గణపతి నిమజ్జనోత్సవానికి పకడ్బందీగా ఏర్పాట్లు




# ప్రజాజ్యోతి

# వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శుక్రవారం 5-09-2025 పేజీలు : 12





హనుమకొండ, సెప్టెంబరు 4: పంచాయతీ ఎన్నికలు సమీపిస్తుండడంతో జిల్లా యంత్రాంగాలు ఏ ర్పాట్లలో తలమునకలై ఉన్నాయి. బీసీ లకు 42శాతం రిజర్వేషన్ల ఆమోదం కూడా పొందడంతో ఏ క్షణాన్నయినా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. ఈ లోగా ఏర్పాట్లు పూర్తిచేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాల గు ర్తింపు, రూట్ మ్యాపులు సిద్ధం చేయ డం, సిబ్బంది నియామకం, వారికి శిక్షణ ఇవ్వడం తదితర ఏర్పాట్లు 90శాతం వ రకు పూర్తయ్యాయి. ఇక మిగిలింది తుది ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల ఖరా రు. ఓటర్ల జాబితాల సవరణకు సంబంధించిన షెడ్యూల్ ఇటీవలే విడుదలైంది. ఆ మేరకు జాబితాలు సిద్ధం అయ్యా యి. ఓటర్ల తుది జాబితాను మంగళవారం ప్రచురిస్తారు. దీనితో పంచాయతీ ఎన్నికల్లో మొత్తం ఓటర్లు ఎంతమంది అనేది తేటతెల్లం కానున్నది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1,708 గ్రామ పంచాయతీలు, 15,006 వార్డులు, 15,006 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. వరంగల్ జిల్లాలో 317 పంచాయతీలు, 2,754 వార్డులు, 2,754 పోలింగ్ కేంద్రాలు, హనుమకొండ జిల్లాలో 210 పంచాయతీలు, 1,986 వార్డులు, 1,986 పోలింగ్ కేంద్రాలు, జనగామ జిల్లాలో 280 పంచాయతీలు, 2,534 వార్డులు, 2,534 పోలింగ్ కేంద్రాలు, మహబూబాబాద్ జిల్లాలో 482 పంచాయతీలు, 4,110 వార్డులు, 4,110 పోలింగ్ కేంద్రాలు, ములుగు జిల్లాలో 171 పంచాయతీలు, 1,520 వార్డులు, 1,535 పోలింగ్ కేంద్రాలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 248 పంచాయతీలు, 2,101 వార్డులు, 2,102 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.

మిగతా 12లో...

# పంచాయతీ పోరుకు సై



- ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం కసరత్తు - గ్రామం యూనిట్‌గా వార్డుల వారీగా ఓటర్ల జాబితా - నేడు తుది జాబితా ప్రకటన
- 90 శాతం ఏర్పాట్లు పూర్తి - బ్యాలెట్ బాక్సులు సిద్ధం - పోలింగ్ సిబ్బంది నియామకం - బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఖరారుతో ఉత్సాహం



## పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి...

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

6 లో..

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి) :** పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని, భవిష్యత్ తరాలకు కావలసిన ఆక్సిజన్ ను అందించే బాధ్యతను మనమే తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.

## ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం పోరాడాలి

**-జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు**




**ప్రజా జ్యోతి న్యూస్:**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వ్యవసాయ కార్మికులు సమైక్యంగా పోరాడాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. గురువారం జనగామలో జరిగిన జిల్లా వ్యవసాయ కార్మిక మూడో మహాసభకు పిట్టల కుమారస్వామి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్నవెంకట్రాములు ప్రసంగిస్తూ పోరాటాలతో సాధించుకున్నహక్కుల్ని పాలకులు కాలరాస్తున్నార న్నారు. ఇండ్ల స్థలాల కోసం పక్కా గృహాల కోసం సంక్షేమ పథకాల కోసం పోరాడాలన్నారు. ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను పాలకులు విస్మరించారని వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12, 000 ఇస్తామన్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వెంటనే అమలు పరచాలన్నారు. సామాజిక పెన్షన్లు నాలుగు వేలకు ,వికలాంగుల పెన్షన్ 6000 కు పెంచాలన్నారు .వ్యవసాయ కార్మికులకు 6 వేలు పెన్షన్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర నాయకులు మోతే లింగారెడ్డి ప్రసంగిస్తూ సెప్టెంబర్ 8న డిమాండ్ల సాధనకై కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు జయప్రదం చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి ప్రసంగిస్తూవ్యవసాయ కార్మిక పోరాటాలకు సిపిఐ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. మహిళా సమాఖ్య నాయకురాలు పాతూరి సుగుణమ్మ, రైతు సంఘం అధ్యక్ష ,ప్రధాన కార్య దర్శులు ఆది సాయన్న, సొప్పరి సోమయ్య , ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ దళిత సంఘం జిల్లా కార్యదర్శి పైసా రాములు, కుమార్ ప్రసంగించారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా బెజగం ఎల్లయ్య,ప్రధాన కార్యదర్శిగా పిట్టల కుమార్ 15 మందితో జిల్లా సమితిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## చాతరాజుపల్లి లో వినాయకుడి వద్ద ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం





**గణపురంప్రజాజ్యోతి సెప్టెంబర్ 04 :** చాతరాజు పల్లి మహా అన్నదాన కార్యక్రమాన్ని కొలిపాక రాజు %డ%శృతి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు గురువారం ఉదయం గణపతి మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం రాజు %డ%శృతి దంపతులు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ అన్నదాన కార్యక్రమానికి గ్రామ నాయకులు ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చాతారాజు శ్రీధర్ రావు అస్లాం పాషా కౌటాం ప్రసాద్ రావు మంకు జగన్మోహన్ రావు చాతారాజు నర్సయ్య హరిదాసు కొలిపాక శ్రీనివాస్, రమేష్ అశోక్ సతీష్ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాణిలో ఘనంగా ముందస్తు గురుపూజ దినోత్సవ వేడుకలు




**ప్రజాజ్యోతి రేగొండ సెప్టెంబర్ 4:**
మహనీయ తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతి సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సర్వు రజిన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం మరియు విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి గౌరవించారు. విద్యారంగ అభివృద్ధిలో గురువుల పాత్ర అపారమని,వారు చూపే మార్గదర్శకత్వం వల్లే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ గురువుల పట్ల కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేస్తూ,ఉపాధ్యాయులు చూపిన మార్గంలోనే నడిచి ముందుకు సాగుతామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవం




**ప్రజాజ్యోతి కొత్తపల్లి గోరీ సెప్టెంబర్4:**
ఈ కార్యక్రమం లో జయశంకర్ జిల్లా డి సి ఈ బి సెక్రటరీ గౌరవ శ్రీ %ూ% చంద్రశేఖర్ గారు ముఖ్య అతిధిగా పాల్గొని కొత్తపల్లి గోరి మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా సెలెక్ట్ అయిన ఉపాధ్యాయులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జెడ్ పి హెచ్ ఎస్ చిన్నకోడెపాక ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి అనితదేవి గారు అలాగే మండలం లో ఉన్న ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు. అలాగే ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారు 1.కె మాధవీలత పి జి హెచ్ ఎం జెడ్ పి హెచ్ ఎస్ కొత్తపల్లి గోరి2.ఎస్ లక్ష్మీ పి ఎస్ హెచ్ ఎం ఎం పి పి ఎస్ కొత్తపల్లి గోరి 3.పి సంజీవయ్య ఎస్ ఎ ఇంగ్లీష్ జెడ్ పి హెచ్ ఎస్ కొత్తపల్లి గోరి, 4.జి. జయమూర్తి ఎస్ ఎ సోషల్ జెడ్ పి హెచ్ ఎస్ చిన్నకోడెపాక, 5. జి రాజేందర్ ఎస్ ఏ బయాలజీ జెడ్ పి హెచ్ ఎస్ జగ్గయ్యపేట, 6. కె ఉమాదేవి ఎస్ జి టి ఎంపీపీ ఎస్ నిజాంపల్లి, 7.సి హెచ్ రాజమౌళి ఎస్ జి టి ఎం పి యు పి ఎస్ దామరంచపల్లి

## నగరంపల్లి విఘ్నేశ్వర మిత్రమండలి ఆధ్వర్యంలో కుంకుమార్చన మహా అన్నదానం



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్04:**
మండలంలోని నగరంపల్లి గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద కుంకుమార్చన , అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురువారం తొమ్మిదవ రోజు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర మిత్ర మండలి ఆధ్వర్యంలో గణనాధుని మండపం వద్ద కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న దానం కార్యక్రమాన్ని నగరంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాదాడి సత్యలక్ష్మి నారాయణరెడ్డి బళ్ళ అనిత విజయ్ కుమార్ దంపతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో విగ్నేశ్వర మిత్రమండలి సభ్యులు మాదాడి నరసింహారెడ్డి, ముప్పిడి రవీందర్ రెడ్డి, భూక్యా రాజ్ కుమార్,శ్రీ పల్లి రాకేష్ చారి, బల్లు సాయి భరద్వాజ్,పెద్ది సాయి చరణ్, పంజా సుమంత్ , అంబుల సిద్దు, భారీ ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంజీఎం హైస్కూల్ నందు ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్04:**
గణపురం మండలం చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్ యందు ముందస్తు గా మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సెప్టెంబర్ 5 వ తేదీ శు క్రవారం పురస్కరించుకొని ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఏర్పాటు చేసి ఉపాధ్యాయుల పాత్ర పోషించారు. పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు గౌరవ వందనంతో , భక్తిశ్రద్ధలతో పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను పూలమాలలతో శాలువాలతో చిరుకానుకలతో ఘనంగాసన్మానించిసత్కరించారు. ఈసందర్భంగాకరస్పాండెంట్గ్యాదంగిసతీష్ మాట్లాడుతూ నేటి సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర ఎంతో కీలకమని నవ సమాజ నిర్మాణానికి, క్రియాశీల భూమికకు ఉపాధ్యాయులు గురుతర బాధ్యత కలిగి ఉన్నారని ఎంతోమంది మహనీయుల జీవిత సత్యాలు బోధించి ఉన్నత విలువలను అనుసరించి వారి ఆశయాల సాధనకు తోడ్పాటు అందించాలని గురువు లేని విద్య కూసువిద్య అని తెలియజేసి గురువుల ప్రాముఖ్యతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి ,గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉత్తమ అవార్డు పొందిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు సన్మానం

**ఉపాధ్యాయులు విద్యనే కాదు జీవిత పాఠాలను నేర్పించే వారే ఉపాధ్యాయులు**

**బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి**

**ఉపాధ్యాయులు మార్గ నిర్దేశకులు**



**రాయపర్తి సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి:** డా: సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డిఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం దుబ్బ తండా గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఉత్తమ అవార్డు పొందిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం నిర్వహించడం జరిగింది.టీచర్స్ డే కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూటీచర్స్ డే వేడుకల్లో భాగం కావడం నాకు గౌరవంగా భావిస్తున్నాను ఈ రోజును మనం గొప్ప విద్యావేత్త, భారత మాజీ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిగా జరుపుకుంటున్నాము. ఆయన ఒక మంచి గురువు దేశ నిర్మాణానికి బలమైన పునాది అని నమ్మేవారు. ఈ మాట ఎంత నిజమో మనం రోజూ చూస్తున్నాము.ఉపాధ్యాయులు కేవలం పాఠాలు నేర్పించేవారుమాత్రమే కాదు.వారు జీవిత పాఠాలు నేర్పించే మార్గదర్శకులు,వారు మన లక్ష్యాల వైపు నడిపించే లైట్ హౌస్‌లు,వారు మన శక్తిని మనకే తెలియజేసే ప్రేరణాదాయకులు అన్నారు.మన శిశువులలో ఉన్న ప్రతిభను గుర్తించి, తగిన మార్గదర్శనం చేయగలిగిన వారే ఉపాధ్యాయులు. ఒక్కొక్కరికి ఒక్కో కల ఉంటుంది. ఆ కల ను అర్థం చేసుకుని, అందుకోసం ప్రోత్సహించగలిగే వ్యక్తి ఒక మంచి టీచర్ మాత్రమే.ప్రతి విద్యార్థి జీవితంలో ఒక మంచి టీచర్ గుర్తుండిపోతారు ఎంత కాలమైనా, ఎక్కడ ఉన్నా. ఎందుకంటే విద్య కేవలం పుస్తకాలకే పరిమితం కాదు. అది మన వ్యక్తిత్వాన్ని మలచే సాధనం. ఆ వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే కళాకారులు ఉపాధ్యాయులు.ఈ రోజు మీరు అందరూ టీచర్లు మరియు విద్యార్థులు ఎంతో అందంగా ఈ వేడుకను జరుపుకుంటున్నారు. మీ ప్రేమను, గౌరవాన్ని, అభిమానం చూపిస్తూ మీ టీచర్లకు అభినందనలు. ఇది ఎంతో గొప్ప విషయం.ఉపాధ్యాయుల సేవలకు కృతజ్ఞత చెప్పే ఒక రోజు మాత్రమే కాదు ఇది ఈ రోజు ఒక ప్రేరణా దినం. మనకు పాఠాలు చెప్పిన టీచర్‌లను గుర్తు చేసుకునే అవకాశం. మనం ఇంకా ఎంత నేర్చుకోవాలో గుర్తు చేసుకునే సమయం.ఇలాంటి మంచి కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. చివరగా, నేను ఒక చిన్న మాట చెప్పాలనుకుంటున్నాను:ఒక మంచి గురువు కేవలం విద్యను బోధించడు, ఆశయాన్ని అందిస్తాడు.ఉపాధ్యాయులకి హ్యాపీ టీచర్స్ డే శుభాకాంక్షలు.కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పద్మ వారి బృందం మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి ర%శీ%ఘుకుమార్ గౌడ్, పూస మధు , సింహాద్రి, స్వామి, వాళ్ల సంపత్ , మధుకర్ రెడ్డి సుధాకర్ రెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన సిటీ స్కాన్ సెంటర్ ను ప్రారంభించిన శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి





**నర్సంపేట/ 4సెప్టెంబర్/ ప్రజాజ్యోతి:** నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రి మెడికల్ కాలేజీలో నూతన సిటీ స్కాన్ సెంటర్ ను ప్రారంభించారు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, మాట్లాడుతూ సిటీ స్కాన్ సేవలను నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మన రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం అందిస్తుంది అన్నారు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందిస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, ఆర్డీవో ఉమారాణి,ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ మోహన్ దాస్, ఆస్పత్రి సూపర్డెంట్ కిషన్,మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ప్రభుత్వ డాక్టర్లు ఆసుపత్రి సిబ్బంది నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుల తదితరులు పాల్గొన్నారు.

# బీఆరెస్ కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర నాయకుడు నిమ్మగడ్డ వెంకటేశ్వరావు



**సంగెం,సెప్టెంబర్04(ప్రజాజ్యోతి):** బీఆరెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ఎప్పటికి అండగా ఉండి ఆదుకుంటానని రాష్ట్ర నాయకుడు నిమ్మగడ్డ వెంకటేశ్వరావు అన్నారు.గురువారం రోజున మండలంలోని ఎల్గూర్ రంగంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యూత్ నాయకులు వడ్లకొండ శ్రవణ్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.అదేవిధంగా కుంటపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ఎలుకుర్తి బుచ్చి రెడ్డి అల్లుడుమృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శిచారు.లోహిత గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు దేవ రవి అన్న దేవ సదయ్య గుండెపోటుతో మృతిచెందిగా వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం నింపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పసునూటి సారంగపాణి,మాజీ వైస్ ఎంపిపి బుక్క మల్లయ్య,సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి,మండల నాయకులు పూజారి గవర్దన్,సుతారి బాలకృష్ణ,షాబోతు శ్రీనివాస్,కుంటపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు పురం శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ నర్సిరెడ్డి,మండల నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడొద్దు అండగా ఉంటా

**-వడ్లకొండ పరశురాములు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు**



**సంగెం,సెప్టెంబర్04(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఎవరు కూడా అధైర్యపడొద్దని అండగా ఉంటానని భారతీయ జనతా పార్టీ పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు అన్నారు.గురువారం రోజున మండలంలోని ఎల్గూర్ రంగంపేట గ్రామానికి చెందిన వడ్లకొండ పరశురాములు గౌడ్ ఇటీవల మరణించగా దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటానని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దామెరుప్పుల చంద్రమౌళి(సీఎం),జిల్లా కౌన్సిల్ మెంబర్ బుట్టి కుమారస్వామి,కిసాన్ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు శేషాద్రి,గొర్ల కాపరుల సంఘం జిల్లా కన్వీనర్ జక్క చేరాలు యాదవ్,మండల పార్టీ ఉపాధ్యక్షులు లక్క శ్రీనివాస్,గౌడ సంఘం రంగంపేట పోలింగ్ బూత్ అధ్యక్షుడు బాబు,పెద్దమనిషి వీరస్వామి,మండల కార్యదర్శులు దాసరి కుమార్,సతీష్,అనుముల రాజు,చిర్ర బాబు,పోలింగ్ బూత్ అధ్యక్షుడు మల్లేష్,సతీష్,రమేష్ వార్డు మెంబర్ బెజ్జంకి కొమ్మాలు,మాజీ ఉపసర్పంచ్ రాజావీరు,బెజ్జంకి వీరస్వామి,సురేందర్,మండల కార్యవర్గ సభ్యులు భోగి సంపత్,దాసరి నరేష్,పోలింగ్ బూత్ అధ్యక్షులు రొట్టె రాంబాబు,ఓదెల శంకర్,సంగెం పోలింగ్ బూత్ అధ్యక్షులు నాలం చంద్రశేఖర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు రావడం లేదని పారిశుధ్య కార్మికుడి ఆత్మహత్య

**- మంత్రి సీతక్క జిల్లాలో విషాదం**

**- విచారం వ్యక్తం చేసిన మంత్రి సీతక్క**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** ములుగు మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్న మైదం మహేష్ (38)జీతాలు రాక మనో వేదనకు గురై ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ప్రకారం..మహేష్ మునుపటి ములుగు గ్రామపంచాయతీ లో పనిచేసేవాడు.గ్రామ పంచాయతీ మున్సిపాలిటీ గా విలీనం అయిన తర్వాత గతంలో గ్రామపంచాయతీ లో రావలసిన వేతనాల విడుదలలో జాప్యం జరుగుతోందని కుటుంబ సభ్యులు తెలిపారు.నెలలతరబడి జీతాలురాకఅనేకఇబ్బందులుపడుతున్నాడనితోటికార్మికులుచెబుతున్నారు. ఈక్రమంలో మంగళవారం తీవ్ర మనో వేదనకు గురైన మహేష్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.పురుగుల మందు తాగిన మహేష్ ను స్థానికులు ములుగు జిల్లా ఆస్పత్రిలో చేర్పించారు. మెరుగైన చికిత్స నిమిత్తం అక్కడి నుండి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు.ఈ వార్త తెలిసి తోటి కార్మికులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ ఘటనపై రాష్ట్ర మంత్రి సీతక్క స్పందిస్తూ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మహేష్ ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని, ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మహేష్ మృతితో కార్మిక వర్గం దిగ్భ్రాంతికి గురైంది.ములుగు మున్సిపాలిటీ ముందు మహేష్ కుటుంబ సభ్యులు, తోటికార్మికులు ఆందోళనకు దిగారు.మహేష్ మృతికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకుని బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు.

# లంబాడి జాతిని ఎస్టి జాబితా నుండి తొలగించాలనే కుట్రను ఆపాలి : ఎల్‌హెచ్‌పిఎస్

**జనగామ (కొడకండ్ల) సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి) :** లంబాడ జాతిని ఎస్టి జాబితా నుండి తొలగించాలనే కుట్రను ఆపాలని డిమాండ్ చేస్తూ గురువారం కొడకండ్ల మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో లంబాడ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు. మాజీ ఎంపీ సోయం బాబురావుల దిష్టిబొమ్మలను కొడకండ్ల మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో దద్దం చేయడం జరిగింది. ఈ సందర్భంగా లంబాడి జాయింట్ యాక్షన్ రాష్ట్ర కమిటీ సభ్యులు బానోతు మహేందర్ నాయక్, భూక్య శ్రీను నాయక్, ధరావత్ మహేష్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుగులోతు వీరేష్ నాయక్ లు మాట్లాడుతూ లంబాడి జాతిని ఎస్టి జాబితా నుండి తొలగించాలని ఇటీవల సుప్రీం కోర్టులో పిటిషన్ వేసిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో పిటిషన్ వేయించడంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మోసపూరితమైన కుట్రను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. భారత రాజ్యాంగం ఎస్టీల రిజర్వేషన్ 342 ప్రకారమే లంబాడి జాతిని ఎస్టీ జాబితాలో కలపడం జరిగిందని తెల్లం వెంకట్రావు ఆరోపణ నిజంకాదని, లంబాడి జాతి మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నదని పెర్కొన్నారు. లంబాడి, కోయ జాతుల మధ్య విద్వేషాలు సృష్టించి, రాజకీయ పబ్బం గడపడానికి జాతిని అడ్డుపెట్టుకుని లబ్ది పొందాలని చూస్తున్నారని, ఈ విధంగా అన్నదమ్ములలా కలిసి మెలిసి ఉన్న లంబాడి కోయ జాతుల మధ్య విబేధాలు సృష్టిస్తున్నారనీ అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో ఫార్మాసిటీ కేంద్రం తీసుకురావాలని ప్రయత్నం చేయగా, అక్కడ ఉన్న లంబాడీలు అడ్డుకోగా, ఫార్మాసిటీ కేంద్రం ప్రతిపాదన వెనుకకు తీసుకున్నారని. ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్న ముఖ్యమంత్రి, ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపూరావును బిజేపి నుండి కాంగ్రెస్ పార్టీలోకి తీసుకుని, అప్పటికే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన తెల్లం వెంకట్రావును కలుపుకొని లంబాడీలను అణగదొక్కాలని కుట్ర పన్నారని అన్నారు. సుప్రీం కోర్టులో లంబాడీ జాతిని ఎస్ టిజాబితా నుండి తొలగించాలనే కేసుపై ముఖ్యమంత్రి మౌనం వహించడం వెనుక కుట్ర వున్నట్లు అనుమానించవలసి వస్తున్నదనీ తెల్లం వెంకట్రావును సూటిగా ప్రశ్నిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో లంబాడి బంజారా ప్రజలు దాదాపుగా 50 లక్షల పైన ఉన్నారని ఒక సందర్భంలో లంబాడి ఓట్ల తో ముఖ్యమంత్రి సీట్లో కూర్చున్నానని స్వయంగా ముఖ్యమంత్రి ఒక బహిరంగ సభలో చెప్పడం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లంబాడీలపై ఏమాత్రం ప్రేమ ఉన్న తైలం వెంకట్రావు, మాజీ ఎంపీ బాబురావు లను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసి ఆయన నిజాయితీని చాటుకోవాలని లేనియెడల లంబాడీల సత్తా ఏంటో చూపిస్తామని వారు హెచ్చరించారు. నాటి కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 1976 న లంబాడి బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్పించి రిజర్వేషన్ కల్పించడం జరిగింది. నేటి కాంగ్రెస్ పార్టీ లంబాడీలను తొలగించాలని కుట్ర పన్నుతుంది దీన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈనెల 9 న ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో పదివేల మంది లంబాడీలతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని పాలకుర్తి నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో లంబాడీలు స్వచ్ఛందంగా తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జాయింట్ యాక్షన్ కమిటీ లాకావత్ వెంకట్ నాయక్, లకవత్ సురేష్ నాయక్, లకవత్ నాగరాజు నాయక్, గుగులోతు మహేష్ నాయక్, భూక్య సాయికుమార్ నాయక్, భూక్య కిషన్ నాయక్, ధరావత్ శ్రీను నాయక్, ధర్మానాయక్, యాకుబ్ నాయక్, తుకారాం నాయక్, ఉపేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# నానో యూరియా అవగాహన సదస్సు

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్య శారద,**

**శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి**





**నర్సంపేట/4 సెప్టెంబర్ ప్రజాజ్యోతి:**నర్సంపేట మండలం గురజాల గ్రామంలో డ్రోన్ ద్వారా నానో యూరియా పిచికారీ చేసే ప్రదర్శన, అవగాహన కార్యక్రమంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిధులు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రైతులు వివిధ పంటలకు నానో యూరియా వాడకం వల్ల పంటలకు కావలసిన నత్రజని అందడంతో పాటు రైతులకు ఖర్చు, శ్రమ తగ్గుతుందని అన్నారు.యూరియా కంటే నానో యూరియా మెరుగ్గాపనిచేస్తుందని, కాబట్టి అధికారులు కూడా రైతులకు నానో యూరియా పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని అన్నారు. నానో యూరియాను డ్రోన్ల ద్వారా పిచికారి చేయొచ్చు కావున తక్కువ సమయం తక్కువ నీటితో, సమయం వృధా కాకుండా ఉపయోగపడుతుందని అన్నారు.వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ రైతులు నానో యూరియా వినియోగించడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**- మండల అభివృద్ధి అధికారిణి నల్ల శ్రీవాణ - మండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ.**

**చెన్నారావుపేట సెప్టెంబర్ 04 ( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం లోని ఎం.పి.డి. ఓ. కార్యాలయం లో మండలం లోని ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన మహోత్సవ కార్యక్రమం ను మండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం నకు ముఖ్యఅతిథిగా ఎం.పి.డి. ఓ. నల్ల శ్రీవాణి పాల్గొన్నారు.ఎం.పి.డి. ఓ మాట్లాడుతూ సమాజం మార్పు ఉపాధ్యాయులు చేతిలో వుంది అని తెలిపారు.ఎం.ఈ. ఓ . మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు అవసరమయ్యే విధముగా విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని తెలిపారు. ఈరోజు మండలం లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు తీసుకున్న వారిలో పి.జగన్ మోహన్, కె.వెంకట రమణారావు,ఈ. సూరయ్య, ఎన్.శౌర్యులు, కె.రవి, . టీ.యాకయ్య, ఎన్.రవి, కె.శాంత కుమారి,ఏ.మాధురి, పి.శాంత మేరి ఉపాధ్యాయులు కు ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం.పాపమ్మ, బి.ప్రభాకర రావు మరియు వివిధ పాఠశాలల నుండి వచ్చిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,ఎం.ఆర్.సి.సిబ్బంది,సిఆర్పి లు , ఐ.ఈ.ఆర్.పి.లు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి సర్వోన్నతమైనది

**మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్**



## 28 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**రాయపర్తి సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి:** అన్ని వృతు ల్లోకెల్లా ఉపాధ్యాయ వృత్తి సర్వోన్నతమైనదని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో గురువారం 28 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా రాయపర్తి మండల ఐకెపి భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 28 మంది ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి, కాంప్లెక్స్ హెచ్ఎంల సమక్షంలో గురువారం ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి సర్వోన్నతమైనదని ,ఉపాధ్యాయులు పాఠశాల విద్యాశాఖకు మంచి పేరు తేవాలని కోరినారు. మరియు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది ఏపీఎం రవీందర్ సీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొజెర్ల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**చెన్నారావుపేట సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి):** బొజెర్లప్రాథమిక కొన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు రవీందర్ సార్ మరియు ఉపాధ్యాయులు విజేందర్ రావు , పరమేశ్వర్ ,రాజు , రమేష్,శ్వేతాకలిసి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. విద్యార్థులుఉపాధ్యాయులకు పూలదండలతో సన్మానం చేశారు.ఈసందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చక్కని విద్యా బుద్ధులు నేర్పడం తమకు దేవుడిచ్చిన వరంగా భావిస్తామని తెలిపారు.



# యూరియా సరఫరాపై ఎమ్మెల్యే సమీక్షా సమావేశం

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్యశారద దేవి,ఇతర జిల్లా అధికారులు**



**నర్సంపేట/ప్రజాజ్యోతిః** నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ కలిసి యూరియా సరఫరాపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం ఈ రోజు నాటికి యూరియా సరఫరా ఈ సంవత్సరం నేటితో పోలిస్తే సరఫరా ఎక్కువగానే ఉందని అన్నారు.ఒకటి రెండు చోట్ల సరఫరా కొద్దిగా ఆలస్యమైతే దాన్ని ప్రతిపక్షాలు కావాలని రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు.యూరియా సరఫరా స్వల్పంగా తక్కువగా ఉన్న మండలాల్లో వెంటనే సరఫరా చేయాలని ఆదేశాలు జారీచేశారు.ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు సరఫరా కేంద్రాలు, ఫెర్టిలైజర్ సెంటర్ల వద్ద ఉండి పకడ్బందీగా సరఫరా చేస్తున్నారని,మరింత పకడ్బందీగా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. రైతుల వ్యవసాయ విస్తీర్ణం బట్టి యూరియా అందించాలని అన్నారు .ఈ సంవత్సరం మొక్కజొన్న పంట సాగు నియోజకవర్గంలో గణనీయంగా పెరిగిందని, దాదాపు 9 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు పెరిగిందని , మొక్కజొన్న పంటలకు కూడా సరిపడా యూరియా అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఏఓ అనురాధ, ఆర్డీఓ ఉమారాణి,డీసీఓ నీరజ ఇతర జిల్లా అధికారులు, తహసీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,పీఏసీ యస్ చైర్మెన్ రమణా రెడ్డి పాల్గొన్నారు.

# యువత ఆధ్యాత్మిక భావాలను పెంపొందించుకోవాలి

**-ఆధ్యాత్మిక తోనే మానసిక ప్రశాంతత**

**-మండలంలోని గ్రామాలలో ఎస్ఆర్ఆర్ అధినేత సుడిగాలి పర్యటన, ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమాలు**

**-గణేష్ నవరాత్రి మండల్లకు డీజే బాక్సులు, 2016 విరాళాలు అందజేత**

**-బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు ఎస్సార్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.**




**రాయపర్తి, సెప్టెంబర్ 4 ,ప్రజా జ్యోతిః** మండలంలోని గ్రామాల యువకులు ఆధ్యాత్మిక చింతన పెంపొందించుకొని మానసిక ప్రశాంతత చేకూరేల ఆ భగవంతున్ని ప్రార్థించాలని ఎస్ఆర్ఆర్ అధినేత టిఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకులు పరీపాటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జగన్నాధం పెల్లి, కొత్త తండా, దుబ్బ తండా, జత్రం తండా, రావుల తండా, విద్యానగర్ తండా, గణేష్ కుంట తండా గ్రామాలలోని వివిధ గణేష్ మండపాలకు వెళ్లి గ్రామంలోని భక్తులతో మాట్లాడి యువతను చైతన్యం చేసే కార్యక్రమాలను నిర్వహించుకోవాలని తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా గణేష్ మండప నిర్వహణకులకు గాను ఒక్కో మండపానికి 2016 రూపాయల విరాళం యువత కోరిక మేరకు ఒక్కో మండపానికి డీజే బాక్సను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించారు. కాట్రపల్లి గ్రామంలో శక్తి యువజన పరపతి సంఘం ఆధ్వర్యంలో కమిటీ తీర్మానం మేరకు గణేష్ నికి ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయలను కొట్టి 2016 విరాళం డీజే బాక్స్ లను అందించారు. ఫౌండేషన్ ద్వారా తనకు సేవ భావాన్ని కల్పించిన ఆ భగవంతునికి కృతజ్ఞతలను తెలిపారు. తాను సంపాదించిన దాంట్లో 30 శాతం పేద ప్రజలకు అన్నార్తులకు ,అనాధలకు ,నిరుపేదలకు, సహాయపడుతున్నానని సేవ చేసే భాగ్యాన్ని కల్పించిన భగవంతునికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనీమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ భువనగిరి ఎల్లయ్య, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల సుధాకర్ రెడ్డి, మధుకర్ రెడ్డి ప్రసాద్, ఎండియుసప్, కోల సంపత్, మండల నాయకులు, అయిత రామచందర్, యాదయ్య, సంకినేని ఎల్ల స్వామి ,చందు రాము, చందు సతీష్ ,చిలువేరు సాయి గౌడ్, సింహాద్రి, మధు, లక్ష్మణ్, మన్సూర్, అయిత జంపీ, ఎండి యాకుబు, రవి, గ్రామ నాయకులు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

# గ్రీన్ గుడ్ పాఠశాలలో ఘనంగా ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాలలో ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయులను పూలమాలలు మరియు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మన భారతీయ సాంప్రదాయంలో తల్లిదండ్రుల తరువాత అత్యంత పూజనీయంగా భావించే వ్యక్తి ఉపాధ్యాయుడని విద్యార్థులకు పుస్తకాలలోని విషయాలే కాకుండా సమాజంలో ప్రవర్తించే విధానం మంచి నడవడిక మొదలగు ఉత్తమ లక్షణాలను నేర్పుతూ ఎంతోమంది జీవితాలను ఉన్నత స్థానంలో ఉండేలా తీర్చిదిద్దుతూ ఉత్తమ పౌరులుగా మార్చేది ఉపాధ్యాయులేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శీర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బొల్లికుంటలో మహా అన్నదాన కార్యక్రమం

**-కార్పొరేటర్ గద్దె బాబు అన్నదాతలను సన్మానించిన సొల్తి కుటుంబ సభ్యులు**

**సంగెం,సెప్టెంబర్04(ప్రజాజ్యోతి):** 17వ డివిజన్ లోని బొల్లికుంట గ్రామంలో సొల్తి రాజాగౌడ్,సొల్తి రామస్వామి గౌడ్ గార్ల ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదానం నిర్వహించారు.మహా గణపతి ఉత్సవాలలలో బాగంగా మహా అన్నదాన కార్యక్రమానికి అన్నదాన దాతలు ఎరుకొండ సుధాకర్ బన్న రాములు అన్నదాతలుగా సహకారం అందించగా.17వ డివిజన్ కార్పొరేటర్ గద్దె బాబు ముఖ్య అతిథిగా హాజరై మహాగణపతికి పూజలు నిర్వహిచి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం సోల్తి రాజాగౌడ్ రామస్వామి కుటుంబ సభ్యులు అన్నదాతలకు కార్పొరేటర్ గద్దె బాబు పెద్దలకు శాలువాలతో సత్కరించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని సోల్తి కుటుంబ సభ్యులు గ్రామస్తులు యువత,తదితరులు పాల్గొన్నారు.



# రెండు రోజుల్లో మండలానికి 37 వేల మెట్రిక్ టన్నుల యూరియా

**బీఆర్ఎస్ మాయలో రైతులు పడకూడదు : సురేష్ నాయక్**

**జనగామ (కొడకండ్ల) సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి) :** రానున్న రెండు రోజుల్లో కొడకండ్ల మండలానికి మరో 37వేల మెట్రిక్ టన్నుల యూరియా రానుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్ నాయక్ తెలిపారు. గురువారం మండల పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ఈ వర్షాకాలంలో 950 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందజేశామన్నారు. గత వర్షాకాలంలో 920 మెట్రిక్ టన్నుల యూరియామాత్రమే వినియోగమైందన్నారు. కాగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ద్వారా 40 టన్నులు అదనంగా మంజూరు చేయించమన్నారు. ఈ ఏడాది వర్షాలు విస్తారంగా కురవడంతో రైతులకు అదనంగా 40 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతుందని ఆయన తెలిపారు. శుక్ర, శని వారంనాటికి మరో 37వేల మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి చేసుకోనున్నట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ మాయలో రైతులు పడకూడదని, బీఆర్ఎస్ అధికారం కోల్పోయి వెలవెలలాడుతోందని, రైతులపై రాజకీయాలు చేస్తూ తప్పుడు ప్రకటనలు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ కాలం గడుపుతుందని ఆయన అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఘోరంగా ఓటమి చవిచూసిన టిఆర్ఎస్ అధికారం లేక కనీసం గ్రామపంచాయతీ ఎన్నికల్లో డిపాజిట్లు దక్కించుకోవడానికి సోషల్ మీడియాను వేదికగా చేసుకొని తప్పుడు ప్రచారం చేస్తూ రైతులను మభ్యపెడుతుందని ఈ సందర్భంగా సురేష్ అన్నారు. ఆపరేషన్ సింధూర్ సందర్భంగా పాకిస్తాన్ భారత్ మధ్య యుద్ధం జరగడంతో చైనా నుంచి దిగుమతి కావాల్సిన యూరియా కొంత ఆలస్యం జరుగుతుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు చేసిన ప్రకటనను సురేష్ నాయక్ స్వాగతించారు. త్వరలో రాష్ట్రానికి సరిపడా యూరియా వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహలపై అవగాహన సదస్సు

**స్కోప్ సంస్థ చైర్మన్ డా " బండి సాయన్న**



**పాలకుర్తి సెప్టెంబర్ 04/ ప్రజా జ్యోతి/** బాల్య వివాహాలు చేసుకోవడం వలన వచ్చే నష్టాల గురించి విద్యార్థులకు కోప్ సంస్థ చైర్మన్ డాక్టర్ బండి సాయన్న, జిల్లా కోఆర్డినేటర్ గడ్డం మనోజ్ కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని చెన్నూరు గ్రామంలోని మహర్షి విద్యా మందిర్ పాఠశాలలో విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసుకోవడం వలన వచ్చే నష్టాలు శారీరక మానసిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. గ్రామాలలో బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ :1098 పోలీస్ :100 స్కోప్ సంస్థ కు తెలపాలన్నారు. ఈ కార్యక్రమం లో దూసరి తరుణ్, ప్రధానోపాధ్యాయులు పి. వి. పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆయా లాగా కాకుండా అమ్మ లాగా పిల్లలకు సేవ చేశా

**జనగామ (కొడకండ్ల) సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి) :** అంగన్వాడి హెల్పర్ (ఆయా) లా కాకుండా అమ్మ లాగా పిల్లలకు సేవ చేశానని ఆ సేవ తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని కొడకండ్ల 01 వ అంగన్వాడి కేంద్రం అంగన్వాడి హెల్పర్ ( ఆయా) రాపోలు యాదమ్మ అన్నారు. గురువారం తన పదవి విరమణ సందర్భంగా మాట్లాడుతూ ఎంతోమంది చిన్న పిల్లలకు తల్లిలాగా సేవలు అందించాలని అది తనకు ఎంతో తృప్తిని ఇచ్చిందని అన్నారు. 27 సంవత్సరాల తన ఉద్యోగ జీవితంలో ఎన్నో అవార్డులు, ప్రశంసలు, ప్రేమాభిమానాలతో గడిపి ఈరోజు ఉద్యోగ విరమణ చేయడం జరుగుతుందని తెలిపింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ప్రాజెక్టు సిడిపిఓ సత్యవతి, సెక్టార్ సూపర్వైజర్ సరళ , మొండ్రాయి సెక్టార్ సూపర్వైజర్ ఝాన్సీ, ఐసిడిఎస్ ఆఫీసు స్టాఫ్ నవీన్ నాయుడు,



కోఆర్డినేటర్ సోమన్న, స్థానిక హెడ్ మాస్టర్ ప్రభాకర్, కవిత, వెంకన్న, అంగన్వాడీ టీచర్ మహిముద, టీచర్లు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి) :** పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని, భవిష్యత్ తరాలకు కావలసిన ఆక్సిజన్ ను అందించే బాధ్యతను మనమే తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. గురువారం ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమం బతుకమ్మ కుంటలో చేపట్టగా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాదని రక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని, అది కుటుంబంలో అలవాటుగా మార్చుకోవాలన్నారు. భవిష్యత్తు తరాలకు ఆక్సిజన్ అందించే బాధ్యతను మనమే తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణహితం కోరుతూ,



పచ్చదనం పెంచుతూ, పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారి అనిత, ఎక్సైజ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో ప్రత్యక్షమైన అన్హింగా పక్షి

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 04(ప్రజాజ్యోతి):** నగరంలోని రంగశాయిపేటలో గల లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో అన్హింగా పక్షి ప్రత్యక్షమైంది. దీనినే స్నేక్ బర్డ్ అని కూడా అంటారు. ఎందుకంటే దీనికి పొడువాటి సన్నని మెడ నీటిలో పాములా కనబడుతుంది. ఈ పక్షులకు ఈకలు తడిగా ఉంటాయి. ఇది నీటిలో మునిగి చేపలను వేటాడుతుంటాయి. ఇవి చేపలను ఆహారంగా తీసుకుంటాయి. దీని యొక్క ముక్కు పదునుగా పొడవుగా ఉంటుంది. దీనిని స్నేక్ బర్డ్, అమెరికన్ డార్టర్ లేదా వాటర్ టర్కీ అని కూడా పిలుస్తారు. పక్షులు అడవుల అంచున ఉన్న చిత్తడి నేలలు చెరువులు మరియు సరస్సులలో నివసిస్తాయి. ఈ పక్షులు ముఖ్యంగా అమెరికాలోని వెచ్చని ప్రాంతంలో సరస్సులు, నదులు,చిత్తడి నేలలు వంటి నీటి వనరుల వద్ద నివసిస్తాయి. అమెరికాలో ఫ్లోరిడా వంటి ప్రాంతాలలో ఇవి ఏడాది పొడవునా ఉంటాయి. ఈ సందర్భంగా న్యాయవాది, సామాజికవేత్త లయన్ శేర్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ జంతు,పక్షి ప్రేమికుడుగా పక్షులకు గాని జంతువులకు గాని ఏ విధమైన ఇబ్బంది కలిగినా



కూడా వాటికి ప్రథమ చికిత్స అందించి వనవిజ్ఞాన కేంద్రాలకు అప్పగించే విధంగా ప్రయత్నిస్తానని అన్నాడు. ఈ క్రమంలోనే ఈ పక్షిని వనవిజ్ఞాన కేంద్రానికి అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ శేర్ల రజిని, కాకతీయ జులాజికల్ పార్క్ హనంకొండ వైద్యులు డాక్టర్ బూర కార్తికేయ, సిబ్బంది స్వామి, మరియు కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహారాములు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనసభ్యులు గండ్ర సత్తన్న

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్04:** గణపురం మండల కేంద్రానికి చెందిన దేసు ప్రదీప్ సతీమణి అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందగా విషయం తెలుసుకున్న భూపాలపల్లి శాసనసభ్యులు గురువారం ఉదయం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యుల పరమశించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్యే వెంట జిల్లా నాయకులు కటుకూరి శ్రీనివాస్ మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పోశాల మహేష్ గౌడ్ మండల నాయకులు



నేరెళ్ల రాజు యువజన నాయకులు కార్తీక్ కార్యకర్తలు ఉన్నారు.

# ప్రతి ఒక్కరు కాచి చల్లార్చిన నీటిని తాగాలి:డాక్టర్ సందీప్

**మహాముత్తారం,సెప్టెంబర్ 4. ప్రజాజ్యోతి:**మండలంలోని నిమ్మగూడెం



గ్రామంలో గురువారం మండల వైద్యాధికారి డాక్టర్ సందీప్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో 52 మందికి ఓపి చూసి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.గ్రామంలో తిరిగి ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరు కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు.ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా దోమలు రాకుండా చూసుకోవాలని అన్నారు.ఈకార్యక్రమం డాక్టర్. దీప్తి,హెల్త్ అసిస్టెంట్ రవీందర్, ఏఎన్ఎంలు సులోచన సుజాత జ్ఞానేశ్వరి ఆశ వర్కర్లు సుజాత కవితపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభం

**టేకుమట్ల సెప్టెంబర్ 04 ప్రజాజ్యోతి న్యూస్:**



లక్ష కోట్లకు పైగా దోచుకున్న మీరా! సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తారా? కొంచెమైనా సిగ్గుందాలి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.రెండేళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రజా నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి.పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చి వారి ఆత్మగౌరవం నిలబెట్టింది సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం.ఈరోజు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకున్న వారి కళ్లల్లో ఆనందం చూస్తున్నాం.ఇందిరమ్మ ఇళ్ల పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు.టేకుమట్ల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న మాచర్ల సంధ్య – రాజేష్, మాచర్ల మౌనిక – శ్రీధర్ మరియు కొలుగూరి ప్రియాంక – సునీల్ ఇండ్ల ను ప్రారంభించి లబ్ధిదారులకు ఇళ్ల కేటాయింపులు చేశారు.యూరియా కొరత రావడం కేంద్రం వైఫల్యమే కేంద్రం చెప్పేది ఒకటి.. చేసేది మరొకటి అని అన్నారు.యూరియా ఇస్తే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సపోర్ట్ చేస్తామని బీఆర్ఎస్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. వరదలకు మన ప్రాంతం నష్టపోతే కేంద్రం నుండి నిధులు తేలేకపోతున్నా రాష్ట్ర బిజెపి నేతలు యూరియాపై కేంద్రం ఆడుతున్న నాటకాలను తెలంగాణ ప్రజలు,రైతులు గమనిస్తున్నారు.గత ప్రభుత్వం ప్రజలకు ఏదైనా చేస్తే కమీషన్ ఎంత వస్తుందని ఆలోచించేది.ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఒక్క రూపాయి కమీషన్ లేకుండా ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం.సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం లో సొంతిల్లు కట్టుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్న లబ్ధిదారులు. మేము జీవితంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్న లబ్ధిదారులు. ఇందిరమ్మ సొంతిల్లు నిర్మించుకున్న వారి ఇళ్లలో ఆతిథ్యం స్వీకరించిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,కత్తి సంపత్,వైనాలా రవీందర్,మాధం కొమురయ్య,మోతే రాజమౌళి,వంగకుమారస్వామి,కుర్రేమల్లయ్య,బోండ్ల మహేష్,ఎలబోయిన రాజేందర్,తదితరులు పాలుగోన్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా వ్యక్తిపై కేసు నమోదు



**దేవరుప్పుల సెప్టెంబర్ 4, (ప్రజాజ్యోతి):–** అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తి పై కేసు నమోదు అయిన ఘటన దేవరుప్పుల మండలం పొట్టి గుట్ట తండాలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల ప్రాకారం.. తండాకు చెందిన సునావత్ శ్రీను ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా సమీప వాగు నుండి ఇసుకను తలిస్తుండగా పోలీసులు పట్టుకొని ట్రాక్టర్ ను స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. ఇంకా ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సృజన్ కుమార్ హెచ్చరించారు.

## గణనాథుడి సన్నిధిలో అన్న ప్రసాద వితరణ

**ప్రారంభించిన సీఐ క్రాంతి కుమార్..**





పరకాల సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి) :గణపతి నవరాత్రి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా శివాజీ యువసేన గౌరవ అధ్యక్షులు ఆర్ పి జయంత్ లాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల సీఐ క్రాంతి కుమార్ మరియు ఎస్ ఐ విట్టల్ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం అన్న ప్రసాద వితరణ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాజీ యువసేన ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కుల మతాలకతీతంగా నిర్వహించే పండుగ శాంతియుతంగా నిర్వహించుకోవాలని వారు కోరారుఈ కార్యక్రమంలో శివాజీ యువసేన గౌరవ అధ్యక్షులు ఆర్పీ జయంతి లాల్ ,కిరాణా వర్తక సంఘ అధ్యక్షులు కిరణ్ కుమార్ ,శివాజీ యువసేన నాయకులు దినేష్ ,రాజేష్ ,నాగరాజ్ ,అర్జున్ ,వంశీ,లడ్డూ ,ఖాసీం,రాజకుమార్ ,శ్రీనివాస్ ,రాకేష్,పవన్,రవి,మహేందర్,సూర్య,ప్రవీణ్,రజినీకాంత్,అనిల్,నర్సింగం రావు ,మార్కండేయ,అశోక్,రవి,రాజు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ వారి సూచనలు పాటించాలి

**దామెర, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):**
గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ వారి సూచనలు పాటించాలని దామెర ఎస్సై అశోక్ సూచించారు. ఈ మేరకు గురువారం దామెర పోలీస్ స్టేషన్ పరిధి లోని గణేష్ ఉత్సవ నిర్వాహకులకు సూచనలు చేశారు. గణేష్ ఉత్సవ నిర్వాహకులకు, సభ్యులకు మరియు మండల ప్రజలకు శోభా యాత్ర సమయంలో పాటించవలసిన పలు జాగ్రత్తలు వివరించారు. శోభయాత్రలో (డిజే) సౌండ్ బాక్స్ లను ఉపయోగించరాదు. ఇలా ఉపయోగించిన డిజే సౌండ్ బాక్స్ ను సీజ్ చేయడమే కాకుండా వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకుంటామన్నారు. శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ వారు మరియు కమిటీ సభ్యులు బాధ్యత వహించవలన్నారు. విద్యుత్ తీగలను మరియు వచ్చే పోయే వాహనాలను గమనించుకుంటూ యాత్రను నిర్వహించవలని తెలిపారు. శోభయాత్రలో అశ్లీల నృత్యాలు, మతవిద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలను అట్టి పాటల్ని ప్రదర్శించరాదన్నారు. శోభయాత్రలో బాణాసంచా కాల్చుట పూర్తిగా నిషేధము, ఇట్టి విషయాన్ని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిమజ్జనం సమయంలో నీటి వద్ద తగు జాగ్రత్తలు పాటించవలెను మరియు నీటి వద్దకు చిన్న పిల్లలను రానీయకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ నిమజ్జనం చేయాలని చెప్పారు. శోభయాత్ర త్వరగా ప్రారంభించి సాయంత్రం 6.00 గంటల లోపు పూర్తి అయ్యేటట్లు నిర్వహణ కమిటీ వారు చూసుకోవాలన్నారు. గణేష్ ఉత్సవ నిర్వాహకులు పోలీస్ వారి సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.




# గణపతి నిమజ్జనోత్సవానికి పకడ్బందీగా ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**నిమజ్జనం ప్రదేశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 04, (ప్రజా జ్యోతి):**
గణపతి నిమజ్జనోత్సవానికి ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని వివిధ శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. గురువారం హనుమకొండలోని సిద్దేశ్వర గుండం, కాజీపేట పరిధిలోని బంధం చెరువు నిమజ్జన ప్రాంతాలను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. నిమజ్జన ప్రదేశాలలో చేస్తున్న ఏర్పాట్లను గురించి జిడబ్ల్యూఎంసి కమిషనర్, అధికారులను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ శుక్రవారం జరగనున్న గణేష్ నిమజ్జనోత్సవాలకు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తిచేసి నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా ముగిసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. హనుమకొండ జిల్లా పరిధిలో మొత్తం 11 ప్రదేశాలలో నిమజ్జనోత్సవాలు జరగనున్నాయని పేర్కొన్నారు. ఇందులో హనుమకొండ లోని సిద్దేశ్వర గుండం, కాజీపేట బంధం చెరువు, చల్ల చెరువు, హసన్ పర్తి పెద్ద చెరువు, భీమారం చెరువు, గుండ్ల సింగారం చెరువు, పరకాల పరిధిలోని పలు చెరువులలో గణపతి నిమజ్జనోత్సవం జరగనున్నందున ఉత్సవాల పర్యవేక్షణకు నోడల్ అధికారులను, వివిధ శాఖల సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. గణపతి నిమజ్జనోత్సవ ప్రదేశాలలో క్రేన్లు, నీటి తెప్పలను సిద్ధం చేసినట్లు తెలిపారు. వివిధ శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. నగర పరిధిలో జిడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, కాజీపేట తహసిల్దార్ భావు సింగ్, హనుమకొండ నాయబ్ తహసిల్దార్ రంజిత్ కుమార్, మున్సిపల్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులే రేపటి భవిష్యత్తును నిర్మించే జాతి నిర్మాతలు

**తహసిల్దార్ కృష్ణ ముప్పు కృష్ణ.**





**నల్లబెల్లి /సెప్టెంబర్ 4( ప్రజా జ్యోతి ):**
ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని గురువారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రం లోని రైతు వేదికలో మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన మహోత్సవ కార్యక్రమమును మండల విద్యాశాఖ అధికారినినురాధ. అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల తహసిల్దార్ ముప్పు కృష్ణ ఈ సన్మాన కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ. విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి విద్య ఎంతో ఉపయోగపడుతుందని విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించే ఉపాధ్యాయులు విద్యార్థుల హృదయాల్లో చిరకాలం గుర్తు ఉంటారని ఉపాధ్యాయులే రేపటి భవిష్యత్తును నిర్మించే జాతి నిర్మాతలు అని అన్నారు. అనంతరం మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. **సన్మాన గ్రహీతలు:** 1)ఎం సునీత పీజీహెచ్ఎం జడ్పిహెచ్ఎస్ రుద్రగూడెం ,2)ఏ పద్మజ ఎస్ ఎ మ్యాస్ జడ్.పి.హెచ్.ఎస్ నల్లబెల్లి,3)ఎస్ ఉమా ఎస్ఏ బయో జడ్పీహెచ్ఎస్ నందిగామ. 4)ఏ శ్రీనివాస్ ఎస్ ఏ సోషల్ జడ్పిహెచ్ఎస్ మేడపల్లి,5)జి రవీందర్ పిడి జడ్పిహెచ్ఎస్ మేడపల్లి. 6)ఎల్ రవీందర్ పి ఎస్ హెచ్ఎం పిఎస్ నల్ల బెల్లి. 7)ఎల్ సంధ్యారాణి పిఎస్ హెచ్ఎం పిఎస్ నందిగామ. 8)జె రామస్వామి ఎస్ జి టి పి ఎస్ ధర్మ రావు పేట. 9)ఓ శ్రీదేవి ఎస్జీటీ పిఎస్ రామతీర్థం. 10)వి శారద ఎస్ జి టి యు పి ఎస్ బోలోనిపల్లి,11)ఎస్ శ్రీనివాస్ ఎస్ జి టి యుపిఎస్ కన్నారావుపేట. 12)ఎన్ శ్రీనివాస్ ఎస్ జి టి గోవిందాపూర్. 13)పి రవి ఎస్జీటీ పిఎస్ మేడపల్లి. 14)సిహెచ్ సౌందర్య ఎస్ జి టి పిఎస్ నారక్క పేట. 15)ఏ అరుణ సి ఆర్ టి ఇంగ్లీష్ కేజీబీవీ నల్లబెల్లిఅలాగే ఎంఆర్సి సిబ్బంది ఎంఐఎస్ కోఆర్డినేటర్ రాజేశ్వరి ,జి విజయ్ కుమార్, ఐ ఈ డి కోఆర్డినేటర్ఎస్సంధ్యారాణి,సీఆర్పీలు. రవి, రాజేందర్,రాంబాబు ,వెంకటయ్య లక్ష్మీనరసయ్య , లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ సంఘాల బాధ్యులు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చెంచుపల్లి గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహణ



**ప్రజాజ్యోతి రేగొండ సెప్టెంబర్ 4:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉమ్మడి రేగొండ మండల కేంద్రంలోని మెడికల్ ఆఫీసర్ హిమబిందు ఆధ్వర్యంలో చెంచుపల్లి గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు.ఎప్పుడు కాచి చల్లార్చిన నీటినే ఉపయోగించాలిని,వేడి వేడి పదార్థాలు తినాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్లు గ్రామస్తులకుతెలిపారు.ఈకార్యక్రమంలోవైద్యాధికారిహిమబిందు,పంచాయితీ కార్యదర్శి నరేష్,ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమర్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

**వినాయక నిమజ్జన ఏర్పాట్లు పూర్తి.**

**డీఎస్పీ సూర్యనారాయణ.**

**కాళేశ్వరం, సెప్టెంబర్ 4.ప్రజాజ్యోతి:**గణేష్ నిమర్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని కాటారం డిఎస్పీ సూర్యనారాయణ అన్నారు.జిల్లా ఎస్పీ కిరణ్ కారే ఆదేశాలమేరకు కాటారం డిఎస్పి శ్రీ న వా ర్య నా రా య ు ణ ఆధ్వర్యంలో కాళేశ్వరం లో వినాయక నిమజ్జనంకోసం బందోబస్తు ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ కాళేశ్వరం గోదావరి నదిలో వినాయక నిమర్జనానికి జిల్లా నుండి 5 సిఐలు,పదిమంది ఎస్సైలు, 250 మంది పోలీస్ సిబ్బందిని బందోబస్తులో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని కోరారు. వినాయక నిమజ్జనం కొరకు కాళేశ్వరం గోదావరి నదిలో నిమర్జనం చేసేందుకు వచ్చే భక్తులకు పోలీస్ వారు పలు సూచనలు చేశారు. భక్తులు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని, వాహనలకు డిజె సౌండ్ బాక్స్ లాంటివి పెట్టకుండా ఉండాలని, వెహికల్స్ కండిషన్ లో ఉండేటట్లు చేసుకోవాలని సూచించారు, మద్యం సేవించి వాహనం నడపరాదని వాహనం నడిపే డ్రైవర్ సీనియర్ డ్రైవర్లు గా ఉండేటట్లు చూసుకోవాలని డిఎస్పీ సూచించారు.ఆయన వెంట మహదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్సై జి.తమాషా రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు.




## పవనసత భక్తమండలి ఆధ్వర్యంలో మహా అన్నదానం

**గణపురంప్రజాజ్యోతి సెప్టెంబర్04:** గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టా సీతారామచంద్రస్వామి దేవాలయం సమీపంలోని పవనసుత భక్తమండలి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మొదట స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమం కొనసాగింది. అన్నదాన కార్యక్రమంలో సూర్యదేవర కార్తీక్, ఆరెల్లి శంకర్ గౌడ్, కోల చిరంజీవి మార్క సాయి గౌడ్, విగ్రహ దాత తిప్పని అరుణ కృష్ణమూర్తి గౌడ్, దేవ హరీష్, గణేష్, కుమార్ రజినీకాంత్ ఇంజపెల్లి కిరణ్ వీణవంక రాకేష్ తదితర భక్త మండలి సభ్యులు పాల్గొన్నారు.



## బతుకమ్మ కుంటను అందంగా తీర్చిదిద్దాలి పనులను వేగవంతంగా చేపట్టాలి

**అందమైన మొక్కలు నాటాలి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి) :**
బతుకమ్మ కుంటను అందంగా తీర్చిదిద్దాలని, పనులను వేగవంతంగా చేపట్టాలని, అందమైన మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులకు సూచించారు. గురువారం బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ లు కలిసి సంబంధిత అధికారులతో బతుకమ్మ కుంట పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా బతుకమ్మ కుంటలో అందమైన రంగుల తో ఏర్పాటు చేసిన గ్రిల్స్ ను, సందర్శకులకు ఏర్పాటు చేసిన బెంచ్ లను పరిశీలించారు. వాకింగ్ ట్రాక్ పనులు త్వరితగతన పూర్తి చేయాలన్నారు. వాచ్ టవర్స్, ఐ లవ్ జనగామ బ్యూటిఫికేషన్ పనులను పరిశీలిస్తూ చూపరులకు ఆకర్షణీయంగా కనిపించాలన్నారు. చిల్డ్రన్ పార్క్ ను సందర్శిస్తూ పనులను వేగవంతంగా చేపట్టాలని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. లైటింగ్ పనులను పరిశీలిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే రీతిలో పనులన్నీ చేపట్టి అందుబాటులోకి తేవాలన్నారు. పార్కులో ఏర్పాటు చేయనున్న మొక్కల పై



సంబంధిత ఉద్యాన శాఖ అధికారితో మాట్లాడుతూ ఎర్ర మట్టి పోయించాలని అనంతరం మొక్కలు నాటింపచేయాలన్నారు. నీటి శుభ్రతను పరిశీలిస్తూ తీసుకోవలసిన చర్యలను ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రావు, ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## గణపతిని దర్శించుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు

**మహాముత్తారం,సెప్టెంబర్ 4. ప్రజాజ్యోతి:**
మండలంలోని ములుగుపల్లి కొర్లకుంట యమన్ పల్లి మహా ముత్తారం వజినపల్లి స్తంభంపల్లి పిపి గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణపతిని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా వినాయకుని ఆశీర్వాదంతో ప్రజలందరికీ సుఖశాంతులు ఐశ్వర్యం కలగాలని రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఆయన వెంట మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.



## కొడవటంచ ఆలయంలో అభివృద్ధి పనుల పురోగతిపై

# అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం

**ఆలయంలో జరుగుతున్న పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే జీఎస్సార్..**

**గర్భగుడి, అన్నదాన సత్రాలు, క్యూలైన్లు, విమాన గోపురం, అర్ధమండపం, ఆర్చి తదితర పనులపై రివ్యూలో చర్చ..**

**ఆలయ పున:ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తానన్న ఎమ్మెల్యే..**



**ప్రజాజ్యోతి రేగొండ సెప్టెంబర్ 4:**
జయశంకర్ భూపాలపల్లి రేగొండ మండలం లోని కొడవటంచ గ్రామంలోని కొడవటంచ శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుఅధికారులకు,గుత్తేదార్లకుసూచించారు.ఈరోజు గురువారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలోని వేడుకల మందిరంలో ఆలయ చైర్మన్,భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్,దేవాదాయశాఖ,పీఆర్,ఆర్ అండ్ బీ,టూరిజం,మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈలు,డీఈలు, ఏఈలు మరియు రేగొండ ఎమ్మార్వో,ఎంపీడీవో,గుత్తేదారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.సమీక్షా సమావేశంనకు ముందు ఎమ్మెల్యే బాలాలయంలో స్వామివారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు చేశారు.అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యేకు అందజేశారు.అనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో ఆలయంలో జరుగుతున్న వివిధ పనుల పురోగతిపైఅధికారులనుఎమ్మెల్యేఅడిగితెలుసుకున్నారు.గర్భగుడి, అన్నదాన సత్రాలు,క్యూలైన్లు,విమాన గోపురం,అర్థమండపం,ఆర్చి తదితర పనులపై రివ్యూలో చర్చ జరిపారు.అదేవిధంగా,మరో మూడు నాలుగు నెలల్లోపు అన్ని పనులు పూర్తయితే ఆలయ పున:ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.దాదాపు వంద ఏళ్ల కిందట స్వామివారికి ఆలయాన్ని నిర్మించారని,ఆలయాన్ని పట్టించుకునే నాథులు లేక ఇన్నాళ్లు నిర్లక్ష్యానికి గురైందన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.12.15 కోట్లతో ఆలయంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఇందులో ప్రధానంగా విమాన గోపురం అర్థ మండపం,మహా మండపం పునర్నిర్మాణానికి రూ.3.77 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.అద్దాల మండపం కోసం రూ.5 లక్షలు,అల్వార్ నిలయానికి రూ.1.10 లక్షలు,పాకశాల భవనానికి రూ.7.5 లక్షలు,క్యూలైన్ల నిర్మాణానికి రూ.30 లక్షలు,అన్నదాన సంత్రానికి రూ.40 లక్షలు,ఆలయంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి రూ.15 లక్షలు,భక్తుల బస కోసం రూ.5.5 లక్షలు,రూ.50 లక్షలతో చుట్టూ కాంపౌండ్,తాగునీటి ట్యాంక్ కోసం రూ.30 లక్షలు,ఈవో,ఇతర అధికారుల ఆఫీస్ కోసం రూ.50 లక్షలు,అర్చకుల వసతి గృహాలకు రూ.50 లక్షలతో ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. గణపురం మండలం బుద్దారం గ్రామం నుండి కొడవటంచ గ్రామం వరకు నిర్మాణంలో ఉన్న రెండు వరుసల రహదారి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆ శాఖ అధికారులకు సూచించారు.రేగొండ పోలీస్ స్టేషన్ వద్ద అసంపూర్తిగా ఉన్న ఆర్చి పనులు పూర్తయ్యాయని,త్వరలోనే ఆర్చిని ప్రారంభించబోతున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# గుడ్లగూబను రక్షించిన జంతు ప్రేమికుడు



**శాయంపేట సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి :** మండలంలోని కొత్తగట్టు సింగారం స్టోన్ క్రషర్ పరిసరప్రాంతంలో, అరుదైన, రాక్ ఈగల్ గుడ్లగూబ, గాయాలతో ఏగరలేని స్థితిలో ఉండగ, అటుగా వెలుతున్న పర్యావరణ ప్రేమికుడు వేణు గుడ్లగూబను గమనించి, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ హన్మకొండ జిల్లా సభ్యుడు మారపెల్లి సునీల్ కు సమాచారం అందివ్వగ సునీల్ తక్షణమే హన్మకొండ అటవిశాఖ ఇంచార్జి, ఎఫ్. ఆర్. ఓ. శిరీష కు,మరియు, జూపార్క్ రేంజర్, మయూరి కి, సమాచారం అందించాడు, తక్షణమే జూపార్క్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని ఆ గుడ్లగూబను సురక్షితంగ బందించి, జూపార్క్ కి తరలించారు.తదనంతరం జూపార్క్ లో మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు.

# జిల్లా కలెక్టర్ కు డ్రాగన్ ఫ్రూట్స్ అందచేసిన రైతు రంజాన్

**దామెర, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కు రైతు రంజాన్ డ్రాగన్ ఫ్రూట్స్ అందించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దామెర మండలం తక్కల్లపాడు శివారులో డ్రాగన్ ఫ్రూట్ తోట వేసిన రంజాన్ ఈ సీజన్ లో మొదటగా వచ్చిన డ్రాగన్ ఫ్రూట్స్ జిల్లా అధికారులకు అందించాడు. జిల్లా కలెక్టర్, డీఆర్డీఓ మేన శ్రీను కు డ్రాగన్ ఫ్రూట్స్ అందించాడు. ఈ సందర్భంగా రంజాన్ మాట్లాడుతూ.. డ్రాగన్ ఫ్రూట్ సాగుకు ప్రభుత్వం నుండి మంచి ప్రోత్సాహకం ఉందన్నారు. రంజాన్ తో పాటు జిల్లా ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఏపిఓ శారద తదితరులు ఉన్నారు.



# మహా గణపతి ని దర్శించుకున్న ఎస్సై పరమేశ్వర్



**శాయంపేట, సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద ఆర్ఆర్ యూత్ సభ్యులచే కొలువుదీరి పూజలు అందుకుంటున్న మహాగణపతి ని గురువారం స్థానిక ఎస్సై జక్కుల పరమేశ్వర్, ఏఎస్సై కుమారస్వామి తో కలిసి విఘ్నేశ్వరునికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. యూత్ సభ్యులు భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని, ఇలాంటి అల్లర్లకు తావివ్వకుండా నిమజ్జనా కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ కమిటీ సభ్యులు బాసని అఖిల్, వెంకటపతి, కోతాటి దినాకర్, పరిమళ్ల నోములేష్, దుంపల శ్రీధర్ రెడ్డి, చిందం సాయి, బాసని వినయ్, నడిగొట్టు రంజిత్,మెండు నితిన్, దుంపల అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం

**వెళ్లి రావయ్యా గణపయ్య ... వెళ్లి రావయ్యా**



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 4( ప్రజా జ్యోతి):** ఘనంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం మండలంలో పూర్తి చేసుకున్నారు భక్తులు . గత తొమ్మిది రోజులుగా భక్తిశ్రద్ధలతో వినాయకుడిని ప్రతిష్టించి పూజించి గురువారం పిల్లాపాపలతో యువకులు మహిళలు ఉత్సవ కమిటీ నాయకులు గణేష్ విగ్రహాలను గ్రామంలో వీధుల వెంట తీసుకువెళ్లి గ్రామాలకు ఆనుకుని ఉన్న చెరువులలో కుంటలలో ఘనంగా నిమజ్జనం చేశారు.ఆదిదేవుడిని నవరాత్రుల పాటుగా నిష్టంగా కొలిచిన భక్తులు మండలంలోని ముల్కనూర్ , గట్ల నర్సింగాపూర్ ,కొత్తకొండ, చంటయ్యపల్లి ,మల్లారం, భీమదేవరపల్లి ,వంగర ,కొత్తపల్లి మాణిక్య పూర్, కొప్పూర్ తదితర గ్రామాలలో అందుబాటులో గల జలాశయాలలోను చిన్న పెద్ద తేడాలు లేకుండా భక్తులందరూ ఉత్సాహంగా నిమజ్జనంలో పాల్గొని కోలాటాలు, సౌండ్ సిస్టంతో భక్తి పాటలతో బయలుదేరారు. పలు మండపాల వద్ద లడ్డు, వేలంలో భక్తులు భారీ స్థాయిలో పోటీపడ్డారు. వేలంపాటల అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు గణపతి పప్పా మోరియా అంటూ వినాయకులను చెరువులలో నిమజ్జనం చేసి నీళ్లు చల్లుకొనిన ఉత్సవ కమిటీ సభ్యులు తిరిగి ఇళ్లకు చేరుకున్నారు. నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముల్కనూర్ ఎస్సై రాజు,వంగర ఎస్సై దివ్య లు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పౌష్టికాహారమే పసిపిల్లల ఆరోగ్యానికి మేలు



**ప్రజాజ్యోతి రేగొండ సెప్టెంబర్ 4:** పిల్లల ఎదుగుదలకు ఆరోగ్యంగా ఉండేలా పరిసర ప్రాంతాలలో పరిశుభ్రతతో పాటు మంచి పేరు ఆహారాన్ని అందించాలని పోషకాహార వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని రావులపల్లె అంగన్వాడి సెంటర్లో ఏడబ్యూటి ఏడేల్లి దేవేంద్ర ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్ పిల్లల తల్లులకు గ్రుడ్డు,బాలమృతం వంటి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల ఎదుగుదల కోసం పౌష్టికారమైన ఆహారాన్ని తీసుకోవడం ఎంతో ఉపయోగమన్నారు.పిల్లల ఎదుగుదలకు ఆరోగ్యంగా ఉండేందుకు పరిసరాల ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిల్లల తల్లులకు సూచించారు.కార్యక్రమంలో భాగంగా హెల్త్ నెస్ గురించి అంగన్వాడి టీచర్ దేవేంద్ర మాట్లాడుతూ భోజనంకు ముందు చేతులను శుభ్రంగా నీటితో కడుక్కోవాలని అనంతరం భోజనం తీసుకోవాలని సూచించారు.అంగన్వాడి సెంటర్ నుండి అందజేస్తున్న గుడ్లను ప్రతిరోజు పిల్లలకు తినిపించాలని, గర్భిణీ స్త్రీలు రోజు ఒక గుడ్డు చొప్పున తినాలని,సెంటర్ కు వచ్చి రోజు పాలు భోజనం చేసి వెళ్లాలని ఏడబ్యూటి దేవేంద్ర అవగాహన కల్పించారు.అనంతరం సెంటర్లో బాలింతలకు పిల్లల తల్లులకు బాలామృతం ప్యాకెట్లు,గ్రుడ్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్త హసీనా బేగం,ఎల్జీవో దీన,బాలింతలు,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## పదవ తరగతి టాపర్ విద్యార్థికి నగదు బహుమతి అందజేత,

**శాయంపేట, సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి :** బాసని కనక లక్ష్మి కైలాసం జ్ఞాపకార్థం వారి కుమారులు బాసని జయప్రకాష్ పదవ తరగతి లో 549 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచిన నామని అక్షయను అభినందించి నగదు బహుమతిగా 5000 వేల రూపాయలను అక్షయ తల్లి దండ్రులు నామని శ్రీలత శివశంకర్ లకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి శ్రీలత రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మంచిగా చదువుకొని మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాసని వెంకటపతి,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జనం కోసం చెరువులను పరిశీలించిన



**నల్లబెల్లి ఎస్సై వి. గోవర్ధన్.**

నల్లబెల్లి మండల కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద గణేష్ నిమజ్జనం కోసం ఏర్పాటుచేసిన నిమజ్జన ఘాట్లను గురువారం ఎస్ఐ వడిచర్ల గోవర్ధన్. అధికారులతో కలిసి పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమాలు ఇబ్బందులు లేకుండా శాంతిభద్రతల మధ్య సాఫీగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలీసులు. రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో నిమజ్జన కార్యక్రమాలు శాంతియుతంగా నిర్వహించాలని కోరారు.

## ఘనంగా ఉపాధ్యాయదినోత్సవ వేడుకలు

### మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ ఆధ్వర్యంలో




**ఎల్కతుర్తి సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ అధ్యక్షత ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల స్థాయి లో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ఉపాధ్యాయులు అరవింద దండేపల్లి, మాధవి, కేశవపూర్ ఎస్ సీ కాలనీ, సధానందం గోపాల్ పూర్, శ్రీదేవి, చింతలపల్లి, శ్రీధర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దండేపల్లి,టీ.రాముడు పీ.డి ఎల్కతుర్తి ఉపాధ్యాయులు అందరిని యం ఈ ఓ. చదువుల సత్యనారాయణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, దుర్గా భవాని, ఎల్. మనోహర్ నాయక్, ఉపాధ్యాయులు అందరిని పూల దండలు శాలువాలు, షిల్డ్తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యాధికారి సీ.హె.హె చ్ సత్యనారాయణ ఉత్తమ ఉపాధ్యాయులు గా అవార్డు అందుకున్న ఉపాధ్యాయులు అందరికి అభినందనలు తెలుపుచు గురువుల గొప్పదనం గురించి వివరిస్తూ నేటి బాలలను రేపటి ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని,మంచి క్వాలిటీ విద్య అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు రామకృష్ణ, తిరుపతి,ఆర్.కె.వెంకటేశ్వర్లు, రాజు,మట్టెల వెంకటయ్య,తిరుపతి రెడ్డి, హరవర్ధన్ రెడ్డి, చంద్ర ప్రకాష్, శ్రీనివాస్,రాజు, రవికుమార్,సుమన్,యం ఆర్ సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకి అన్యాయం చేయాలని చూస్తే చూస్తూ ఊరుకోము

### పార్టీ పటిష్టత కోసం హరీశ్‌రావు ఎంతో కృషి చేశారు

### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**పరకాల, సెప్టెంబర్ 04, (ప్రజా జ్యోతి):** మాజీ మంత్రి హరీశ్‌రావుపై జాగృతి అధ్యక్షురాలు కవిత చేసిన ఆరోపణలు సబబుకాదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. పార్టీ అధినేత కేసీఆర్‌తోపాటు హరీశ్‌రావుకు అండగా ఉంటామని చెప్పారు. కేసీఆర్ మార్గదర్శకత్వంలో పనిచేస్తున్న హరీశ్‌రావుపై కవిత చేసిన ఆరోపణలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఒక ప్రకటనలో తప్పుబట్టారు. నాడు ఉద్యమంలో, పాలనలో, నేడు ప్రతిపక్షంలోనూ హరీశ్‌రావు అనునిత్యం కేసీఆర్‌కు వెన్నంటి ఉంటున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీ పటిష్టత కోసం హరీశ్‌రావు ఎంతో కృషిచేశారన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల కోసం ముందుండి పోరాటం చేసిన హరీశ్‌రావుపై కవిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నట్లు చెప్పారు. కన్న తండ్రిని కన్నతల్లిలాంటి పార్టీకి ద్రోహంచేయాలని చూస్తే సహించేదిలేదన్నారు. ఆనాటి నుండి నేటి వరకు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులందరు ఒక సోదరిలాగానే భావించామని తెలిపారు. ఇప్పటికైనా కవిత పునరాలోచించుకోవాలని సూచించారు. పార్టీ ని విచ్ఛిన్నం చేయాలనిచూస్తే మాత్రం అందుకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు చూస్తూ ఊరుకోరని అందుకు ధీటుగా సమాధానం చెప్తామన్నారు.

## వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరికీ చేకూరాలి

### -విఘ్నేశ్వరుని పూజలో మహిళలు ఘనంగా కుంకుమ పూజలు





**ఎల్కతుర్తి సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం వీర నారాయణపూర్ గ్రామంలో గురువారం ఎస్సీ కాలనీ లోని బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ ఘనంగా జరుపుకున్నారు. మహిళలు మాట్లాడుతూ, గణనాథుని పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజలు పూజాఫలం ఫలించి ఆ గణనాథుని దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ ఎలాంటి విఘ్నాలు లేకుండా ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించుటట్లు చూడాలని ఆ దైవాన్ని వేడుకున్నారు గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ అష్టైశ్వర్యాలతో సౌభాగ్యాలతో వర్ధిల్లాలని వేడుకున్నారు. ప్రజలకు విఘ్నాలను తొలగించి ఆ వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరికీ చేకూరాలని అలాగే వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో చదిరం రాజు,నీలా. చదిరం సదానందం జమున, చదరం శ్రీనివాస్,సుశీల,చదరం బిక్షపతి, సరిత, ఇమ్మడి రఘు, మమత, చదరం బిక్షపతి, మేఘన లు కుంకుమ పూజలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల సమీక్షలో ఎమ్మెల్యే నాయినితో కుడా చైర్మన్ ఇనగాల





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 04, (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనులపై వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిడబ్ల్యుఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఇతర శాఖల అధికారులతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని భద్రకాళీ దేవాలయం మాఢ వీధుల నిర్మాణం, కాకతీయ మ్యూజికల్ గార్డెన్ పునరుద్ధరణ పనులు, వేయి స్తంభాల దేవాలయం, సివిల్ సప్లై గోదాంలు, కాజీపేట ఆర్ఓబి తదితర అభివృద్ధి అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, భూమి కొలతల శాఖ ఏడి శ్రీనివాసులు, ఇతర శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా అభివృద్ధి పనుల పురోగతి, తీసుకుంటున్న చర్యలపై ఆయా శాఖల అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా భద్రకాళి మాఢ వీధుల నిర్మాణంపై కుడా పిఓ అజిత్ రెడ్డి మాట్లాడుతూ భద్రకాళి దేవాలయ మాఢ వీధుల నిర్మాణంలో భాగంగా 800 మీటర్లకు గాను ఇప్పటివరకు 400 మీటర్ల వరకు పనులు పూర్తయ్యాయని మిగతా పనులను కూడా త్వరగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ మాఢ వీధుల నిర్మాణం పనులను త్వరగా పూర్తిచేయాలని పేర్కొన్నారు. కాజీపేట ఆర్ఓబి పనులు వేగంగా జరగాలని ఎమ్మెల్యే అన్నారు. ఆర్ఓబి పనుల విషయంలో జాప్యం చేయకుండా త్వరగా పూర్తయ్యే విధంగా ఆర్ అండ్ బి అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై కలెక్టర్, కమిషనర్,అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు.

## "గురుబ్రహ్మ" అవార్డు పొందిన 'డిస్నీల్యాండ్' హై స్కూల్ ప్రిన్సిపాల్

**దామెర, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా దామెర మండలం ఒగ్లాపూర్ లోని 'డిస్నీల్యాండ్' హై స్కూల్ ప్రిన్సిపాల్ గురుబ్రహ్మ అవార్డు పొందారు. బుధవారం రోజున హైదరాబాద్ లో ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ పొట్టి శ్రీరాములు ఆడిటోరియం లో జరిగిన బహుమతుల ప్రధానోత్సవంలో డిస్నీల్యాండ్ హై స్కూల్ డైరెక్టర్ మరియుప్రిన్సిపల్ దయ్యాల రాకేష్ భాను కు లోక్ సత్తా అధ్యక్షులు, మాజీ ఐఏఎస్ అధికారి జయప్రకాశ్ నారాయణ మరియు ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ తుమ్మ అమరేష్ చేతుల మీదుగా గురు బ్రహ్మ అవార్డు పొందటం ఎంతో గర్వకారణం అని పాఠశాల డైరెక్టర్స్ దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మీనివాసం, బాలుగు శోభారాణి, దయ్యాల దినేష్ చందర్ గారలు తెలియచేసారు.

అలాగే డిస్నీల్యాండ్ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ప్రిన్సిపాల్ రాకేష్ కు అభినందనలు తెలియచేసారు.



# డీలర్లకు గౌరవ వేతనం కమిషన్ వెంటనే ప్రకటించాలి

**శాయంపేట సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి :** డీలర్లకు గౌరవ వేతనం 5000 మరియు కమిషన్ వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించాలని డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు సామల మల్లయ్య అన్నారు. గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మానిఫెస్టో లో పెట్టిన కనీస గౌరవ వేతనం 5000 వేల రూపాయలు మరియు కమీషన్ పెంపు ను వెంటనే ప్రకటించాలన్నారు. డీలర్లు పంపిణీ చేసిన 5 నెలల కేంద్ర ప్రభుత్వ బియ్యం కమీషన్ డబ్బులు వెంటనే చెల్లించి ఇట్టి కమీషన్ ను రాష్ట్ర కమీషన్, కేంద్ర కమీషన్ అని వేరువేరుగా కాకుండా ఒకే కమీషన్ గా ఏ నెలది ఆ నెలకు చెల్లించాలని, డీలర్ల డిమాండ్ లను ఆమోదించాలని కోరారు. సెప్టెంబర్ 5 న ఒక్కరోజు రాష్ట్రవ్యాప్త రేషన్ దుకాణం బందుకు పిలుపునిచ్చామన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రం లో రేషన్ డీలర్లుగా పనిచేస్తున్న మాకు కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో కనీస గౌరవ వేతనం మరియు కమీషన్ పెంచి అందిస్తామని ప్రకటించిన క్రమంలో ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు గడుస్తున్నా ఇంతవరకు మా గురించి పట్టించుకోవడం లేదు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కి పౌరసరఫరాల మినిస్టర్ ఉత్తం కుమార్ రెడ్డి కి, సివిల్ సప్లయ్ కమీషనర్ కి మా మొరను ఆలకించాలని మేము ఎన్ని వినతి పత్రాలు సమర్పించినా మా విషయంలో కనీస స్పందన కరువయ్యింది అన్నారు. గత ఎప్రిల్ నెల నుండి ఆగస్ట్ వరకు మేము పంపిణీ చేసిన 5 నెలల కేంద్ర ప్రభుత్వ బియ్యం యొక్క కమీషన్ డబ్బులను మాకు ఇంతవరకు చెల్లించలేదు, పెరుగుతున్న ధరలు, షాపుల అద్దెలు, గుమస్తా భత్యం, కరెంటు బిల్లులు, ఇంటర్నెట్ చార్జీలు, దిగుమతి హమాలీ చెల్లింపులు మొదలగు విపరీత ఖర్చులు భరించలేని పరిస్థితిలో మా కనీస అవసరాలు తీరక రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది అన్నారు. మా కుటుంబాల పోషణ భారమయ్యి, పిల్లల చదువులు ఆగిపోయి వచ్చే బతుకమ్మ, దసరా పండుగల పూట మా జీవనం దుర్భరం గా మారింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే మా డీలర్ల బతుకులు బాగుపడతాయని ఎంతో ఆశ తో ఎదురు చూస్తున్న క్రమం లో మా ఆశను నిరాశగా మార్చరని సీఎం రేవంత్ రెడ్డి మీద నమ్మకంతో ఇప్పటివరకు పనిచేస్తున్నాం అన్నారు. ప్రస్తుతం 21 నెలలుగా ఓర్పు వహించిన మేము ఇప్పుడు శాంతియుతంగా మా బాధలు, ఇబ్బందులను గాంధేయ పద్ధతిలో శాంతియుత కార్యక్రమాల ద్వారా ప్రభుత్వానికి విన్నవించడానికిగాను సెప్టెంబర్,5 శుక్రవారం ఒక్కరోజు రాష్ట్రవ్యాప్త రేషన్ దుకాణాల బంద్ కు పిలుపు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టో లో పెట్టిన విధంగా రేషన్ డీలర్లకు 5000 గౌరవవేతనం, కమీషన్ పెంపును వెంటనే ప్రకటించాలి, 5 నెలల కేంద్ర కమీషన్ డబ్బులు వెంటనే విడుదల చేసి రాష్ట్ర కమీషన్, కేంద్ర కమీషన్ అని వేరు వేరు గా కాకుండా ఒకే కమీషన్ గా చెల్లించాలి, అంతేగాకుండా మేము కోరుతున్న



మా యొక్క ఇతర ముఖ్యమైన డిమాండ్ల ను వెంటనే ఆమోదించాలి, రేషన్ షాపులను మిని సూపర్ మార్కెట్లుగా గుర్తించి మరిన్ని నిత్యావసర సరుకులను పేద ప్రజలకు అందుబాటులోకి తేవాలి. దుమ్ము, ధూళితో తరుచూ అనారోగ్యం పాలవుతున్న రేషన్ డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు జారీ చేయాలి. బియ్యం దిగుమతి చార్జీలను ప్రభుత్వమే భరించాలి. రేషన్ డీలర్ చనిపోతే రేషన్ డీలర్ కుటుంబానికి దహన సంస్కారాలకు 30000 వేల రూపాయలను చెల్లించాలి. గత 10 సం.లుగా పేరుకుపోయిన పాత బకాయిలను వెంటనే చెల్లించాలి, గోదాముల నుండి భారీ ఆన్లైన్ వెయింగ్ కాంటాల(లారీని తూకం వేసే విధంగా)ద్వారా రేషన్ షాపులకు సరుకుల పంపిణీ జరిగేలా గోదాం ప్రాంగణంలో శాశ్వత ప్రతిపదికన వే-బ్రిడ్జిలు ఏర్పాటు చేయలి, పోర్టబిలిటీ సిస్టం వచ్చినందున రేషన్ కార్డుల బైఫర్గేషన్ విధానాన్ని నిలుపుదల చేసి, కొత్త షాపుల ఏర్పాటు రద్దు చేయాలి. అత్యవసరమయితే గ్రామీణ ప్రాంతాల్లో 800 కార్డులు, పట్టణ ప్రాంతాల్లో 1200 కార్డులకు పైబడి ఉన్న రేషన్ షాపులను మాత్రమే బైఫర్గేషన్ చేయాలి, కరోనాతో మరణించిన రేషన్ డీలర్ల కుటుంబాలకు 20 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా అందించాలి, ప్రతి రెండు సంవత్సరాలకి ఒకసారి చేపట్టే మా ఆథరైజేషన్ రినీవల్స్ ను ఎలాంటి రినీవల్స్ లేకుండా శాశ్వత ప్రాతిపదికన కొనసాగించాలి, గోదాముల నుండి రేషన్ దుకాణాలకు చేర్చేసరికి బియ్యం తరుగు వచ్చి డీలర్లు నష్టపోతున్నందున, తరుగుదల క్రింద 2 శాతం బియ్యం కోటాను అదనంగా అందించాలి, రేషన్ దుకాణాల యొక్క అద్దె ను ప్రభుత్వమే భరించాలి. గుమస్తా భత్యం, కరెంటు బిల్లులు, ఇంటర్నెట్ చార్జీలు, దిగుమతి హమాలీ చెల్లింపులు ప్రభుత్వమే చెల్లించాలి, ఏ నెల కమీషన్ ను ఆ నెలలోనే ఇవ్వాలి 2, 3 నెలలుగా కమీషన్ రావాలి, కాని రావడం లేదు, హైద్రాబాద్ నగరంలో రేషన్ భవన్ నిర్మాణానికి 1000 చదరపు గజాల స్థలం కేటాయించాలి, రేషన్ డీలర్లలో ఉన్నత విద్యావంతులైన వారికి శాఖాపరమైన పదోన్నతులను కల్పించి వారి సేవలను వినియోగించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్ల సంఘం ప్రధాన కార్యదర్శి అమ్మ అశోక్ , రఘుసాల బాపూరావు, సింగరి కొండ రమేష్ గుప్తా వివిధ గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

# విలాస్ నగర్ వినాయక మండపంలో ఘనంగా కుంకుమార్చనలు

**- ప్రత్యేక పూజలతో భక్తి పారవశ్యంలో భక్తులు**



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 04 ( ప్రజాజ్యోతి ) :** జనగామ జిల్లా కేంద్రంలోని విలాస్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం భక్తి శ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కొత్త శ్రావణి ఆధ్వర్యంలో మహిళలు కుంకుమార్చనలు ఘనంగా జరిపారు. పెద్ద సంఖ్యలో మహిళలు సాంప్రదాయ వేషధారణలో పాల్గొని గణపతిని ఆరాధించారు. భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న వితరణ కార్యక్రమం చేశారు, కాలని వాసులు పెద్దలు, యువకులు, పిల్లలు అందరూ ఉత్సాహంగా పాల్గొని మండపాన్ని సందర్శించారు. పూజా కార్యక్రమాలలో పాల్గొన్న పూజారి కృష్ణా వినాయకుని ఆరాధనతో విఘ్నాలు తొలగిపోతాయని, కుటుంబ సుఖశాంతులు కలుగుతాయని భక్తులకు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు భాగ్య, నాగలక్ష్మి, కల్పన పద్మ, మాధవీ, మమత, కమల, స్వరూప, మంజుల, లలిత, కవిత, శారద, సరిత, పావని, కళావతి శ్రీలత, విమల కాలనీ వాసులు తదితరులు మహిళలు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణదాతలు అవ్వండి

**కాంగ్రెస్ సోషల్ మీడియా మండల కో-ఆర్డినేటర్ 'ఉడుత రాజేందర్'**




**ఆత్మకూరు, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):** రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలని పిఏసిఎస్ డైరెక్టర్, కాంగ్రెస్ సోషల్ మీడియా మండల కో-ఆర్డినేటర్, బిసి ప్రజా సంఘం మండల అధ్యక్షుడు ఉడుత రాజేందర్ యువతకు పిలుపునిచ్చారు. నేడు ఇనుగాల చారిటబుల్ ట్రస్ట్ 12 వ వసంతంలోకి చేరుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని విజయవంతం చేయాలని నియోజక వర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. దుగ్గంపేట శివారు జాతీయ రహదారిపై గల ఎన్ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జన హృదయ నేత ఇనుగాల వెంకట్రామిరెడ్డి పేద ప్రజలకు సేవ చేసేందుకు ఏర్పాటు చేసిన ట్రస్ట్ 12 వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ కాలంగా సామాజిక సేవా పథంలో నడుస్తున్న ఇనుగాల ట్రస్ట్ సేవలు ప్రతి నిరుపేదకు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని రాజేందర్ పిలుపునిచ్చారు.

# గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 4( ప్రజా జ్యోతి):** నల్లగొండ జిల్లా దామెర చర్ల ప్రాంతానికి చెందిన లారీ డ్రైవర్ తన లారీలో నిన్నటి రోజు సిమెంట్ బస్తాలను స్థా వేలేరు మండలంలోని పిసర గ్రామంలో అన్లోడ్ చేసి వస్తున్న క్రమంలో లారీ నడుపుతున్న సమ యంలోనే మల్లికుదుర్ల గ్రామం వద్ద సదరు లారీ డ్రైవర్ శ్రీనివాస్



గుండెపోటుతో లారీలోనే మరణించాడు. సమాచారం అందుకున్న వేలేరు ఎస్.ఐ సురేష్ కుమార్ తన సిబ్బందితో కలిసి వెళ్లి లారీలో విగతజీవిగా పడి ఉన్న శ్రీనివాస్ మృతదేహాన్ని తన సిబ్బందితో స్థానికులు కలిసి లారీ నుండి దింపి డీసీఎం వ్యాన్ లోకి ఎక్కించి మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి డ్రైవర్ మృతదేహాన్ని యం.జి.యం కు తరలించారు. ఈసంఘటనపై వేలేరు ఎస్సై సురేష్ కుమార్ వేగంగా స్పందించి, మృతదేహాన్ని లారీ నుండి వ్యాన్ లోకి ఎక్కించడంలో స్వయంగా పాల్గొనడం పట్ల స్థానికులు ఎస్.ఐ సురేష్ కుమార్ ను అభినందించారు.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

**-ఎస్సై దాసరి సుధాకర్**



**టేకుమట్ల సెప్టెంబర్ 04 ప్రజాజ్యోతి న్యూస్:** వినాయక నిమజ్జనం సందర్భంగా ఎస్సై దాసరి సుధాకర్ మండలంలోని వివిధ గ్రామాలలో చెరువులు వాగులను పరిశీలించారు. గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని వాహనలకు డిజె సౌండ్ బాక్స్ లాంటివి పెట్టకుండా ఉండాలని, వెహికిల్స్ కండిషన్ లో ఉండేటట్లు చుసుకోవాలని సూచించారు, మద్యం సేవించి వాహనం నడపరాదని వాహనం నడిపే డ్రైవర్ సీనియర్ డ్రైవర్లు గా ఉండేటట్లు చూసుకోవాలని ఎస్ఐ సూచించారు.

# యూరియా బస్తాలలో సగం గడ్డలు సగం పౌడర్

**పంటలకు ఎలా వాడుకోవాలి రైతు దేవ్ సింగ్**




**నల్లబెల్లి/ సెప్టెంబర్ 4( ప్రజా జ్యోతి):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం బుచ్చిరెడ్డి పల్లి గ్రామంలో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. పనులు వదులుకొని గంటల తరబడి క్యూ లైన్ లో నిలబడి ప్రతి యూరియా బస్తాకు కు ఒక నానో యూరియా లింకు పెట్టి నానో యూరియా కొంటేనే యూరియా బస్తాలు ఇస్తామనడంతో చేసేదిలేక లింకుతో తెచ్చుకున్న యూరియా బస్తాల్లో యూరియా లేకుండా గడ్డలు, పొడి రావడంతో రైతులు ఆశ్చర్యానికి గురయ్యారు. పంటలు అధిక దిగుబడులు రావాలని ఆశతో పొద్దునక రాత్రనక లైన్లలో నిలబడి యూరియా తెచ్చుకున్నా, చివరికి నాణ్యతలేని ఎరువుతో మోసపోయామన్న బాధ రైతుల్లో వ్యక్తమవుతోంది.రైతు దేవ్ సింగ్ మాట్లాడుతూ ఇంత కష్టపడి తెచ్చుకున్న యూరియా ఇలా రావడం విచారకరం. ఆగ్రోస్ కార్యాలయానికి ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయట్లేదు. ఇలా అయితే రైతు నష్టపోవాల్సిందేనా అని ప్రశ్నించారు. రైతులు తమ కష్టానికి తగిన ఫలితం లేకుండా నాసిరకం యూరియాతో నష్టపోతుంటే, బాధ్యత వహించాల్సిన అధికారులు, సంస్థలు మాత్రం కనీస స్పందన చూపకపోవడం ఆవేదన కలిగిస్తోంది.వ్యవసాయం కోసం యూరియాపై ఆధారపడే రైతులు నష్టపోతే పంట దిగుబడి మాత్రమే కాదు, వారి కుటుంబాల జీవనాధారం కూడా దెబ్బతింటుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ, ఆగ్రోస్ సంస్థలు వెంటనే చర్యలు తీసుకుని రైతులకు నాణ్యమైన ఎరువు అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

# పంచాయతీ పోరుకు సై

- ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం కసరత్తు
- గ్రామం యూనిట్‌గా వార్డుల వారీగా ఓటర్ల జాబితా - నేడు తుది జాబితా ప్రకటన
- 90 శాతం ఏర్పాట్లు పూర్తి - బ్యాలెట్ బాక్సులు సిద్ధం
- పోలింగ్ సిబ్బంది నియామకం - బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఖరారుతో ఉత్సాహం

**హనుమకొండ, సెప్టెంబరు 4:** పంచాయతీ ఎన్నికలు సమీపిస్తుండడంతో జిల్లా యంత్రాంగాలు ఏ ర్పాట్లలో తలమునకలై ఉన్నాయి. బీసీ లకు 42శాతం రిజర్వేషన్ల ఆమోదం కూడా పొందడంతో ఏ క్షణాన్నయినా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. ఈ లోగా ఏర్పాట్లు పూర్తిచేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాల గు ర్తింపు, రూట్ మ్యాపులు సిద్ధం చేయ డం, సిబ్బంది నియామకం, వారికి శిక్షణ ఇవ్వడం తదితర ఏర్పాట్లు 90శాతం వ రకు పూర్తయ్యాయి. ఇక మిగిలింది తుది ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల ఖరా రు. ఓటర్ల జాబితాల సవరణకు సంబంధించిన షెడ్యూల్ ఇటీవలే విడుదలైంది. ఆ మేరకు జాబితాలు సిద్ధం అయ్యా యి. ఓటర్ల తుది జాబితాను మంగళవారం ప్రచురిస్తారు. దీనితో పంచాయతీ ఎన్నికల్లో మొత్తం ఓటర్లు ఎంతమంది అనేది తేటతెల్లం కానున్నది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1,708 గ్రామ పంచాయతీలు, 15,006 వార్డులు, 15,006 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. వరంగల్ జిల్లాలో 317 పంచాయతీలు, 2,754 వార్డులు, 2,754 పోలింగ్ కేంద్రాలు, హనుమకొండ జిల్లాలో 210 పంచాయతీలు, 1,986 వార్డులు, 1,986 పోలింగ్ కేంద్రాలు, జనగామ జిల్లాలో 280 పంచాయతీలు, 2,534 వార్డులు, 2,534 పోలింగ్ కేంద్రాలు, మహబూబాబాద్ జిల్లాలో 482 పంచాయతీలు, 4,110 వార్డులు, 4,110 పోలింగ్ కేంద్రాలు, ములుగు జిల్లాలో 171 పంచాయతీలు, 1,520 వార్డులు, 1,535 పోలింగ్ కేంద్రాలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 248 పంచాయతీలు, 2,101 వార్డులు, 2,102 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.

పంచాయతీ ఎన్నికల కోసం కొత్త ఓటర్ల జాబితా రూపుదిద్దుకుంటోంది. కార్యదర్శులు పంచాయతీల వారీగా ఓటర్ల వివరాలను పోర్టల్‌లో నమోదు ప్రక్రియ ఆగస్టు 10వ తేదీతో ముగిసింది. ఎన్నికల సంఘం ఆదేశానుసారం గ్రామం యూనిట్‌గా వార్డుల వారీగా ఓటర్ల జాబితాను మళ్లీ తయారు చేస్తున్నారు. ఇప్పటికే రెండుసార్లు పంచాయతీ ఎన్నికల కోసం ఓటర్ల జాబితా రూపొందించి ఎంపీడీవోల లాగిన్ ద్వారా టీపోల్ పోర్టల్‌లో నమోదు చేశారు. అయితే పంచాయతీలు వార్డుల సంఖ్య పెరగడం లేదా కొన్ని చోట్ల తగ్గడం జరిగిన నేపథ్యంలో మళ్లీ ఓటర్ల జాబితాను సిద్ధం చేయాల్సి వచ్చింది. ఈ మేరకు తాజాగా ఓటర్ల సవరణను చేపట్టారు. ఎన్నికల సంఘం ఇటీవలే సవరణకు షెడ్యూల్ జారీ చేసింది. దీని ప్రకారం మండల, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆగస్టు 28న గ్రామ పంచాయతీల వారీగా ఫొటో ఎలక్టోరల్ ముసాయిదా జాబితాను తయారు చేశారు. 29వ తేదీన ఈ ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను తెలుసుకునేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారులు జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. 30వ తేదీన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మండల స్థాయిలో ఎంపీడీవోలు నిర్వహించారు. ఆగస్టు 28 నుంచి 30వ తేదీ వరకు గ్రామీణ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో వార్డులవారీగా తయారు చేసిన ఓటర్ల జాబితాలపై అభ్యంతరాలను స్వీకరించారు. 31న వచ్చిన అభ్యంతరాలను జిల్లా పంచాయతీ అధికారి పరిష్కరించారు. ఈనెల 2వ తేదీన ఓటర్ల తుది జాబితాను ప్రచురిస్తారు. గతంలో అనుబంధ గ్రామాలుగా ఉన్న పంచాయతీలు నేడు ప్రత్యేక పంచాయతీలుగా ఆవిర్భవించాయి. అందుకే పంచాయతీ కార్యదర్శులు ముందుగా పంచాయతీల వారీగా ఓటర్లను పోర్టల్‌లో నమోదు చేశారు. ఆ తర్వాత రెండో దశలో పంచాయతీలకు వచ్చిన ఓటర్లతో వార్డుల వారీగా విభజించారు.. ఈ ప్రక్రియలో ఒక కుటుంబ సభ్యుల ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకున్నారు. కొత్త జాబితాలో మృతుల పేర్లను తొలగించడంతో పాటు కొత్తగా ఓటు హక్కు కోసం నమోదు చేసుకున్నవారి పేర్లను చేర్చారు. ప్రస్తుత ప్రక్రియ కారణంగా ఓటర్ల వరుస సంఖ్యలో కొన్ని మార్పులు చేసుకునే అవకాశం ఉంది. కొత్తగా నమోదైన ఓటర్లను ఎక్కడ చేర్చాలనే దానిపై తుది నిర్ణయం తీసుకున్నారు. సాధ్యమైనంత వరకు వారు నివసిస్తున్న వార్డులో ఓటు ఉండేలా చూశారు. ఆ వార్డుకు ఓటర్ల సంఖ్య పరిమితి మించితే ఇతర ప్రాంతానికి మార్చారు. ఒక్కో వార్డుకు 300 మందిలోపు ఓటర్లు ఉండేలా విభజన ప్రక్రియను చేపట్టారు. ఆ మేరకు ఓటర్ల జాబితాల్లో వారి పేర్లను స్థానికతను బట్టి చేర్చారు. తుది ఓటర్ల జాబితా నాటికి ఎంత మంది పెరిగేది ఈనెల 2న ప్రచురించే తుది ఓటర్ల జాబితాను బట్టి తెలుస్తుంది. గతంలో కన్నా ఈ సారి ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఉమ్మడి జిల్లాలో పంచాయతీల సంఖ్య, వార్డు స్థానాల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. దీనితో పోలింగ్ కేంద్రాల సంఖ్యలో కూడా హెచ్చు తగ్గులు ఉండనున్నాయి. ములుగు జిల్లాలో ఇది వరకు 174 పంచాయతీలు ఉండేవి. వీటిలో మూడు కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీ పరిధిలోకి రావడంతో వీటి సంఖ్య 171కి తగ్గింది.

## గురువులకు సమాజంలో ప్రత్యేక స్థానం

**ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి**



**సుల్తానాబాద్ సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి):** ఎంతోమంది ఉన్నతమైన స్థానానికి ఎదిగేందుకు విద్యాబుద్ధులు నేర్పే గురువులకు సమాజంలో ప్రత్యేక స్థానం ఉంటుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం సుల్తానాబాద్ లోని అల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర ఎంతో బాధ్యతతో కూడుకున్నదన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో కఠినమైనప్పటికీ గౌరవప్రదంగా ఉంటుందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త విషయాలు తెలుసుకొని విద్యార్థులకు విద్యాబోధన చేయడం గురువులకు దక్కుతుందన్నారు. ఎంతోమందికి ఆదర్శంగా నిలిచే గురువులు ఎక్కడ కనిపించినా గౌరవ మర్యాదలు ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. గురువులను ఉద్దేశించి విద్యార్థులు ప్రదర్శించిన నాటిక , నృత్యాలు పలువురిని ఆకర్షించాయి అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల్లో పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ ప్రత్యేక పూజలు



**మంథని, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):** మండలం లోని పుట్టపాక, నగరంపల్లి గ్రామాల్లోని గణేష్ మండపాల్లో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టపాక లోని ఎస్ సి కాలనీ, నగరంపల్లిలోనిగణేష్ మండపాల్లోపూజలు నిర్వహించారు. పుట్టపాకలో కటికనపల్లి రవీందర్ డబ్బులతో ఏర్పాటు గణనాథున్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ ప్రజలంతా సిరి సంపదలతో ఆయురారోగ్యాలు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని వినాయకుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్ల శ్రావణ్, పోరెడ్డి తిరుపతి రెడ్డి, శీలం ప్రభాకర్, బిరుదు రమేష్, సవాయి గణేష్, చాట్లపల్లి రాజయ్య, ఆకుల సురేష్, కన్నూరి సుదర్శన్, పోచయ్య, తిరుపతి, వెంకటస్వామి, సంతోష్, మంథని వినోద్, గద్దల రాజయ్య, స్వామి, సదానందం, రవి, మంథని పోచం, బూడిద రాజయ్య పాల్గొన్నారు..

## లొంక కేసారం గ్రామంలో వినాయక మండపం వద్ద అన్నదానం

**- మాజీ సర్పంచ్ ఎండి. మంజూర్ సేవా కార్యక్రమం**



**రామగిరి, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):**రామగిరి మండలంలోని లొంక కేసారం గ్రామంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయక మండపం వద్ద మాజీ సర్పంచ్ ఎండి. మంజూర్ తన సొంత ఖర్చులతో అన్నదానం నిర్వహించగా, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద జరిగే శ్రీరామనవమి, హనుమాన్ జయంతి, వినాయక చవితి, బతుకమ్మ వంటి పండుగలను మంజూర్ తన సొంత ఖర్చుతో కులమత భేదాలు లేకుండా ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తుంటారు. స్వార్థం కోసం ఆలోచించే ఈ రోజుల్లో, ఒక ముస్లిం నాయకుడు హిందూ పండుగలను ఇలా జరపడం, గ్రామ ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. మా పండుగలను ఇంత అంగరంగ వైభవంగా చేసిపెడుతున్న మంజూర్ మా మా సర్పంచ్ గా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నాం అని గ్రామస్థులు ఈ సందర్భంగా తెలిపారు.